RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :305 | మంగళవారం 22 జులై 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



**ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం**

2లో



**రాజకీయ పోరాటాల్లో ఇడిని ఎందుకు లాగుతారు**

2లో

## ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

**న్యూఢిల్లీ, ,మనసాక్షి:**పార్లమెంటు వర్షాకాల సమావేశాల వేళ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. వైద్య పరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్‌ఖడ్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. 2022 ఆగస్టులో ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. "ఆరోగ్య సంరక్షణతో పాటు వైద్యుల సలహాలను పాటించేందుకు



వీలుగా ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నాను. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. నా పదవీ కాలంలో మద్దతుగా నిలిచిన రాష్ట్రపతి, ప్రధాని, పార్లమెంటు సభ్యులందరికీ కృతజ్ఞతలు. వారి నుంచి లభించిన అమూల్యమైన సహకారం, ఆప్యాయతలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. పదవీకాలంలో ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నాను. అనేక అనుభవాలను మూటగట్టుకున్నాను. ఈ పరివర్తనాత్మక సమయంలో ఉపరాష్ట్రపతిగా.. దేశ ఆర్థిక పురోగతిని, అభివృద్ధిని గమనించే అవకాశం రావడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. ఇది నాకు సంతృప్తినిచ్చింది. ప్రపంచ వేదికపై భారత్ విజయాల పట్ల గర్విస్తున్నాను. దేశ ఉజ్వల భవిష్యత్తుపై అచంచలమైన విశ్వాసం ఉంది" అని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

## కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్
# కన్నుమూత



తిరువనంతపురం: ,**మనసాక్షి:**కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసిన విషయం తెలిసిందే. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్.. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు.. ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత.



# కలెక్టర్లు కదలాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు.



- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచికొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మనసాక్షి:** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు

మిగతా 2లో



## సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత

**హైదరాబాద్,మనసాక్షి:** ఇటీవల కాలంలో తెలంగాణ జాగృతి తరపున ఎమ్మెల్సీ కవిత కీలక పోరాటాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు- సొంతపార్టీ బీఆర్ఎస్ తీరుగా బహిరంగంగా ఎండగడుతున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా సమాచార హక్కు చట్టం కమిషన్‌లో కమిషనర్ల నియాకంలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ విమర్శల బాణం ఎక్కుపెట్టారు. సమాచార హక్కు చట్టం కమిషన్‌లో బీసీలు, ఎస్టీలకు చోటు- ఇవ్వరా అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.



2లో

## తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం



2లో

సాధ్యం కాదని తెలిసీ బిసీ ఓట్ల రాజకీయం

రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు

ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
### బ్యాంకింగ్ రంగ షేర్లకు కలిసొచ్చిని కాలం




2లో

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే

### మీడియాతో మాజీమంత్రి హరీష్ రావు

**సిద్దిపేట:,మనసాక్షి:** స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.



రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.
మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారని అన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఇస్తానన్నడు, 20 నెలల్లో ఒక్కో ఆడబిడ్డకు 50వేల రూపాయలు బాకీ పడ్డడని చెప్పారు. తులం బంగారం ఇస్తానన్నాడు, ఆడపిల్లలకు స్కూటీ ఇస్తానన్నాడు.. కానీ మాట తప్పిండని మండిపడ్డారు. యువత, రైతులు, మహిళలు.. అన్ని వర్గాలను మోసం చేసిండు రేవంతు అని విమర్శించారు.



2లో

## బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

### రానా,విజయ్ దేవరకొండ,ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు

### విచారణకు రావాలని ఆదేశించి ఇడి

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి: నష్టాలను వీడి దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. విశ్లేషకుల అంచనాలను మించి త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. దీంతో రెండ్రోజుల వరుస నష్టాల తర్వాత సూచీలు బయటపడ్డాయి. మరోవైపు రికార్డు త్రైమాసిక ఫలితాలను ప్రకటించినప్పటికీ రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 3 శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 81,918.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,757.73) స్వల్ప లాభాల్లో ప్రారంభమై వెంటనే నష్టాల్లోకి జారుకుంది. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల్లోకి వచ్చిన సూచీ.. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో
82,274.03 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 442.61 పాయింట్ల లాభంతో 82,200.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 122.30 పాయింట్ల లాభంతో 25,090.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.30గా ఉంది.

## బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్: బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్ట్6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు- తెలుస్తోంది.
బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## రాజకీయ పోరాటాల్లో ఇడిని ఎందుకు లాగుతారు

న్యూఢిల్లీ: కర్ణాటకలోని రూ.వందల కోట్ల విలువైన మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణానికి సంబంధించి.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతికి సమన్లు జారీ చేయడాన్ని క్వాష్ చేస్తూ హైకోర్టు తీసుకొన్న నిర్ణయాన్ని ఈడీ సుప్రీంలో సవాలు చేసింది. దీనిని తాజాగా అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని పేర్కొంది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించింది. దురదృష్టవశాత్తూ నాకు మహారాష్ట్రలో అనుభవం ఉంది. మేము మాట్లాడేటట్లు- ఒత్తిడి చేయొద్దు. ఒకవేళ అలాచేస్తే.. మేము ఈడీ గురించి కఠిన విషయాలు చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండి. మిమ్మల్ని ఎందుకు వాడుతున్నారని ప్రశ్నించింది. ఈసందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని పేర్కొన్నారు. ఆ తర్వాత కోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్‌బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని పేర్కొంది. మైసూరులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని ల్యాండ్‌తో పోలిస్తే.. విజయనగరలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే విమర్శలకు కారణమైంది. ఆ తర్వాత ఆమె ఆ భూమిని సరెండర్ చేశారు. ఈక్రమంలో పార్వతికి ఈడీ జారీ చేసిన సమన్లను హైకోర్ట్ సింగిల్ బెంచ్ జడ్జి ఎం.నాగప్రసన్న క్వాష్ చేశారు. తాజాగా దీనిపైనే ఈడీ సుప్రీంలో అప్పీల్ చేసింది. ఈ వ్యవహారంపై ఇడి జోక్యంపై సుప్రీం మండిపడింది.

## తొలిరోజు లోక్‌సభలో గందరగోళం



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజే వాడీవేడిగా జరిగాయి. పెహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్, ఎయిర్ ఇండియా ప్రమాదాలపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంపై నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఈ విషయంపై తర్వాత చర్చల్లో అనుమతిస్తానంటూ స్పీకర్ ఓం బిర్లా చెప్పినా.. ప్రతిక్ష ఎంపీలు ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే.. సభ ప్రారంభమైన 20 నిమిషాలకే మధ్యాహ్నం వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన మళ్లీ 2 గంటలకు.. ఆ తర్వాత 4 గంటలకు వాయిదాపడింది. ఈ అంశాలపై ప్రతిపక్షాలు పట్టువీడకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా సభను నేటికి వాయిదా వేశారు.

# నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు




న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను
అందరూ
గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట పక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

## హెచ్‌సిఎ అక్రమాల్లో కెటిఆర్, కవిత

హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయముందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. పదేళ్లుగా రాష్ట్రంలోని క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని.. చాలా మందికి క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీ-ఆర్, కవితతో పాటు హెచ్‌సీఏ ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సంపత్‌కుమార్‌ను తక్షణమే విచారించాలి. వారి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు అన్యాయం జరిగింది. సమ్మర్ క్యాంపులను ఉచితంగా నిర్వహించాలి. కానీ డబ్బులు తీసుకున్నారు. దానికి మా వద్ద ఆధారాలున్నాయి. ఆ డబ్బంతా ఎక్కడికి పోయింది. అవకాశాల కోసం తెలంగాణ క్రికెటర్లు ఎదురుచూస్తున్నారు. హెచ్‌సీఏలో జరిగిన అక్రమాల వివరాలను సీఐడీ, ఈడీకి అందజేస్తాం. హెచ్‌సీఏ కార్యవర్గాన్ని రద్దు చేయాలి. హెచ్‌సీఏ ఎన్నికపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. క్రికెట్‌తో సంబంధం లేని జగన్మోహన్‌రావు ఎలా అధ్యక్షుడు అయ్యారు?ఆయన వెనుక కేటీ-ఆర్, కవిత ఉన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఎలా ఓట్లు- వేస్తారు?ఐపీఎస్ అధికారి సజ్జనార్ కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. 155 క్రికెట్ అసోసియేషన్లు యాక్టివ్‌లో లేవు. అలాంటి వాటికి ఎన్నికలు ఎలా నిర్వహించారు?వెంటనే ఎన్నికలు రద్దు చేసి క్లబ్బులను ప్రక్షాళన చేయాలని గురువారెడ్డి డిమాండ్ చేశారు.

## చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

నల్లగొండ: రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో రాజకీయ నాయకుల భాషపై మాత్రమే కాదు ఉచిత పథకాలు, అవినీతి, బనకచర్ల ప్రాజెక్టు, సాగర్ ఎడమ కాలువ లాంటి తదితర విషయాలపై స్పందించారు. ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉంది. లేకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుంది. అధికారుల అవినీతి పెరిగిపోయింది. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో పెరిగిన అవినీతిని నియంత్రించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతోంది. ఎన్నికల ఖర్చుల నియంత్రణ లేకపోవడమే ఈ అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణం. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలి. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నేతల మధ్య పరస్పర దాడులు సరికాదు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం



న్యూఢిల్లీ: బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు
లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# విపక్షంగా విఫలం అవుతోన్న కాంగ్రెస్ !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. యధావిధిగానే వాయిదాలతో సమావేశాలు స్వాగతం పలికాయి. ప్రతి సమావేశంలోనూ ఇలాగే జరుగుతోంది. పార్లమెంట్ ప్రజల కోసం ఉద్దేశించిందిన్న ఇంగితం అధికార, విపక్షాలకు ఉండడం లేదు. మొక్కుబడిగా సమావేశాలకు హాజరు కావడం, బత్తా పుచ్చుకోవడం, ప్రజల నెత్తిన పన్నులు రుద్దడం అన్న తంతు కొన్నేళ్లుగా సాగుతోంది.
నిజంగానే మనం ప్రజలకు న్యాయం చేస్తున్నామా అన్న ఆలోచన ఏ నాయకుడూ చేయడంలేదు. తొలిరోజే వాయిదా తీర్మానాలు ఇవ్వడం, గొడవ చేయడం వంటి చర్యలు ఈ సమావేశాల్లోనూ కనిపించాయి. దీంతో వాయిదాతో స్పీకర్ ఓం బిర్లా సమావేశాలకు శ్రీకారం చుట్టారు. గొడవ చేస్తేనే ప్రతిపక్షం అన్న రూఢి నాటుకుపోయింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఎప్పుడూ విఫలం అవుతూనే ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించేందుకు కొన్ని పద్దతులు ,రూల్స్ ఉన్నాయి. ఏ సమస్యనైనా చర్చించి, జవాబు రాబట్టడం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీయవచ్చు. కానీ కాంగ్రెస్ అలా చేయడం లేదు. ఇండియా కూటమిగా జట్టు కట్టినా పార్లమెంట్ అంటే అధికార బిజెపికి భయం లేకుండా పోతోంది. ఎందు కంటే బలహీనమైన ప్రతిపక్షం, పేలవమైన తీరు కారణంఅని చెప్పవచ్చు. పార్లమెంట్ సమావేశాలు ఆగస్ట్ 21 వరకు అంటే దాదాపు నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. ఆగస్టు12 నుంచి 18 వరకు సమావేశాలకు సెలవులు ఉంటాయి. ఈ సమావేశాల్లో మొత్తం 7 పెండింగ్ బిల్లులతో పాటు మరో 8 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఇక, దేశ భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలను పార్లమెంటులో చర్చించాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ వంటి వాటిపై చర్చించాలని ఇండియా కూటమి పట్టుపట్టాలని కోరుకుంటోంది. తానే యుద్ధం ఆపించానని ట్రంప్ పదేపదే చెప్పడం, దేశ ఆంతరంగిక విషయాలలో ప్రమేయం అయిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని, ఇంతకు అమెరికా పట్ల ఎటువంటి వైఖరి ఉందనేది తెలియచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేయనున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలు వాడీ వేడీగా జరగ నున్నాయి.

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్,



కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్లు కదలాలి



తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్..!

**సూర్యాపేట,జులై 21,మన సాక్షి:**



వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ జిల్లా అధ్యక్షులుగా అయితగోని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం రాత్రి గాంధీనగర్ సమీపంలోని కేపీఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా శాఖ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంధం రంగారావు, కోశాధికారిగా సన్నీల్ల యాదయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా పార్వతిలను ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు జె. చంద్రయ్య ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అబ్జర్వర్ లుగా తాళ్ల శ్రీనివాస్, శక్రు నాయక్, వెంకటరత్నంలు వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆషాడ మాస ఆడికృత్తిక మహొత్సవం

**రామసముద్రం,జులై 21,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని దిగుపేటలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న పార్వతిదేవి సమేత శ్రీ చంద్ర శేఖర స్వామి వారి ఆలయం నందు ఆషాడ బహుళ త్రయోదశి మంగళవారం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం 5 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహింపబడునని,రాత్రి 8 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలియజేశారు. బుధవారం రాత్రి 7 గంటలకు శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి గ్రామ ఉత్సవం నిర్వహింపబడుని, అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో కోతుల వీరంగం..!

**కేతేపల్లి,జూలై 21,మన సాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఉదయం కోతులు వీరంగం వేశాయి. అంగన్వాడి భవనం వెంటిలేటర్ల గుండా అవి లోపలికి ప్రవేశించి పుస్తకాలను, వంట సామాగ్రిని చిందర వందర చేశాయి. కేంద్రంలో గల గుడ్లను పగలగొట్టి బియ్యాన్ని పారబోశాయి. కోతుల వీరంగాన్ని గమనించిన చుట్టుపక్కల వాళ్ళు కర్రలతో వాటిని తరిమారు. కొన్ని రోజుల క్రితం గ్రామంలో ని మారతమ్మ గృహంలోకి ప్రవేశించిన కోతులు ఆమె ఇంట్లోనే సామాగ్రిని, నిత్యవసరాలను చిందరవందర చేశాయి. గుంపులు గుంపులుగా తిరుగుతున్న కోతులు ప్రజలను ముఖ్యంగా వృద్ధులను, చిన్నపిల్లలను గాయపరుస్తున్నాయని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే కోతులను పట్టించి అడవిలోకి వదలాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి



**మిర్యాలగూడ,జూలై 21, మన సాక్షి:**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెం గ్రామ సమీపంలోని ఎఫ్సిఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించి రాకపోకల అంతరాయాన్ని నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు.సోమవారం ఆయన రైల్వే ట్రాక్ వద్ద జరిగిన అంతరాయం విషయమై మాట్లాడుతూ ఉదయం 10-30 గంటలకు 12 గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్ మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యారని చెప్పారు.నిత్యం రద్దీగా వుండే 167 జాతీయ రహదారిపై తక్షణం ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ట్రాక్ పై రైలు రోడ్డు దాటి సందర్భంలో అర గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.ఇప్పటికైనా రైల్వే అధికారులు,జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి శ్రీనివాస్ నగర్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**గోదావరిఖని,జూలై 21,మన సాక్షి:**

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో సోమవారం న ఇంద్ర నగర్ లలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని వాహనాలు సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సీఐ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి వచ్చి కూలి పని చేసేవారు ఎక్కువ మంది ఈప్రాంతం లోనే నివాసం ఉంటున్నారు. కిరాయికి ఇండ్లు ఇచ్చే వారు వారి పూర్తి వివరాలు, ఎక్కడ నుండి వచ్చారు, గతం లో ఎక్కడ ఉన్నారు, వారి కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ వివరాలు తెలుసుకోవాలి అన్నారు. కొంత మంది మద్యం, గంజాయి వంటికి అలవాటు పడి, మీ ప్రాంతం యువత ను చెడు అలవాట్లకు బానిసలుగా మార్చే అవకాశం కలదు.గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.కాలనీ వాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ మద్యం ముఠా గుట్టురట్టు..!

### 15 లక్షల మద్యం బాటిల్స్ స్వాధీనం

**మేళ్లచెరువు,జూలై 21,మన సాక్షి:**



హైదరాబాదు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరెండెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టగా సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో నకిలీ మద్యం తయారు చేస్తున్న ముఠా పట్టుబడింది.హుజూర్ నగర్ ఎక్సైజ్ సిఐ నాగార్జున రెడ్డి వివరాలను వెల్లడించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంలో ఎపిలోని నకిలీ మద్యం లింకులు తేలాయి. రామాపురం గ్రామంలోని ఓ గోదాములో నూకల రామసూర్య ప్రకాశ్ రావు,తోట శివశంకర్ లు ఖాళీ బాటిల్స్ కొనుక్కొచ్చి,స్పిరిట్ ను నింపి మూతలు బిగించి, లేబుళ్లను అంటించి నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్నట్లు గుర్తించారు.పోలీసులు జరిపిన దాడుల్లో భారీగా ఖాళీ మద్యం బాటిళ్లు,స్పిరిట్,లేబుళ్లను పోలీసులు స్వాధీనం చేఅకున్నారు. మద్యాన్ని తయారు చేసి ఓ కారు లో ఎపికి తరిలిస్తున్నట్లు కనుగొన్నారు.600 లీటర్ల స్పిరిట్, 240 లీటర్ల మద్యంతో నింపిన 37 కాటన్లు,11,800 ఖాళీ బాటిల్స్, 100 కేజీల బాటిళ్ల మూతలు (క్యాప్స్),7814 లేబుల్స్,ఇతరత్రా తయారీ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ 15 లక్షల వరకూ ఉంటుందని సిఐ వెల్లడించారు.హైదరాబాదుకు చెందిన రూతుల శ్రీనివాస్,కృష్ణా ఫార్మాకు చెందిన శివచరణ్ సింగ్ ద్వారా బాటిళ్ల మూతలు,లేబుళ్లు కొన్నట్లు తేలిందన్నారు.దీంతో, వీరిద్దరితో పాటు నూకల రామ సూర్య ప్రకాశ్ ను అరెస్ట్ చేయగా, తోట శివశంకర్ పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు.

## రైతులకు ఎరువులు,యూరియా అందుబాటులో ఉంచాలి

**మిర్యాలగూడ, జూలై 21, మన సాక్షి:**




ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందు బాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం సీజన్ కొనసాగుతుందని రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, అలుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో వచ్చారని కోరారు. దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులు నారుమళ్లు పోసుకుంటున్నారని ప్రభుత్వం వెంటనే ఎడమకాలవకు సాగు నీటిని విడుదల చేయాలని కోరారు. నీటి విడుదల పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. పెండింగలోవున్న రైతు భరోసాలు వెంటనే విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న రైతు రుణమాఫీ ని అమలు చేయాలన్నారు. గ్రామీణ బ్యాంకుల్లో వెనక్కి వెళ్లిన రుణమాఫీ డబ్బులను తిరిగి రైతులకు ఇప్పించి ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు గోవింద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చౌగాని వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లుట్ల సైదులు,వస్కుల సూర్యం, బిక్షం, సాయన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్టయ్య మృతి బాధాకరం



**నడిగూడెం జులై 21,మన సాక్షి:**

మండల పరిధిలోని బృందావన పురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పుట్టా రామాంజనేయులు (చిట్టయ్య) బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. సోమవారం చిట్టయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.గ్రామంలో కలివిడిగా ఉంటూ అందరితో ఆప్యాయతగా ఉంటూ పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసే పార్టీ పట్టిష్టత కోసం గ్రామ అభివృద్ధి కోసం రైతులకు ఉపయోగపడే లిఫ్ట్ కోసం పోరాడేవారని గ్రామం అభివృద్ధి కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు ఆయన మృతి బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ నడిగూడెం సింగిల్ విండో మాజీ చైర్మన్ పుట్టా రమేష్ టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు పుట్టా చంద్రయ్య మండవ అంతయ్య కాసాని కిషోర్ బొడ్డు గోవర్ధన్ పుట్టా ప్రవీణ్ పుట్టా వెంకన్న మండవ నరేష్ బెల్లంకొండ నవీన్ బెల్లంకొండ జనార్ధన్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు మాజీ సర్పంచ్ హనుమయ్య పుట్టా వీరబాబు కంభంపాటి చేతన్య శ్రీను తదితరులు నివాళులర్పించారు.

## బంజరు భూముల్లో విత్తన బంతుల వేసే కార్యక్రమం

**నల్లగొండ జులై 21 మన సాక్షి.**




రాష్ట్ర జైల్లా శాఖ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కారాగార పర్యవేక్షణ అధికారి గౌరా ప్రమోద్ కుమార్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా కారాగారం ఆధ్వర్యంలో సోమవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా స్థానిక బంజరు భూముల్లో విత్తన మంతులు వేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జైలర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనాలు నాటడం జరిగిందని తెలిపారు, భవిష్యత్తు తరాలకు పచ్చదనం పరిశుభ్రత తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం విత్తనాలు నాటిమన్నారు. బంజరు భూముల్లో విత్తనాలు నాటడం వలన అవి పెరిగి పెద్దగై భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని హరితహారం కార్యక్రమం లో భాగంగా విరివిగా మొక్కలు నాటాలన్నారు .సీడ్ బాల్స్ నాటడం ద్వారా పచ్చదనం పెంపుదల మట్టి పరిరక్షణ వాతావరణ సమతుల్యతకు సహాయపడే విధంగా దోహదపడుతుందన్నారు.

భవిష్యత్ తరాల పట్ల బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తుచేసేలా ఈ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తి గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ఇటువంటి కార్యక్రమాలు అనేకం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జైలర్ వెంకటరెడ్డి చింత వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది గిరిబాబు సైదులు నాగరాజు రవి శ్రవణ్ రాంబాబు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు..!

**పెన్ పహాడ్,జులై 21,మన సాక్షి:**



మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన దేశగాని నరేష్ తండ్రి అప్పయ్య వయస్సు (32) సంవత్సరములు అనే గీత కార్మికుడు సోమవారం సాయంత్రం 4 గంటలకు రోజువారీగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడటం వల్ల ఎడమవైపు చాతి కింద బలంగా తగలడం వల్ల శ్వాస ఆడటం లేదు మరియు నడుముకి బలంగా చెట్టు గుద్దుకోవటం వల్ల కదలేకుండా పోతున్నాడు తలకు కాలు చేతులకు అక్కడక్కడ బలమైన గాయాలు కావటం వల్ల రక్తం ధారలై కారింది వెంటనే 108 ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించినారు. నిత్యం జీవనోపాయం గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ పేదరిక కుటుంబాన్ని ఆదుకొని వెంటనే ప్రభుత్వము తక్షణ సహాయము 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని బీసీ కార్పొరేషన్ నుండి 15,000 మంజూరు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుడిమాండ్ చేశారు.

## ఖాళీగా ఉన్న ఆయా పోస్టులను భర్తీ చేయాలి

**పెన్ పహాడ్ జూలై 21,మన సాక్షి:**



మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ జనరల్ బాడీ సమావేశంలో అంగన్వాడి టీచర్స్ సంఘం జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల్లో ఆయా లు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్న ప్రభుత్వాలు ఏ మాత్రం స్పందించే పరిస్థితిలో లేవు అని అన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆయా పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. స్కూల్లో కుక్కర్ సమస్య గ్యాస్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సొంత భవనాలు లేక పిల్లలు ఇబ్బందులు పడతా ఉన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి సొంత బిల్డింగులు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఫోన్ యాప్ ద్వారా టెక్నికల్ సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది తక్షణమే ఫోన్ యాప్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, పాల్గొన్నారు. నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా నాగలక్ష్మి. కార్యదర్శిగా జానీ బేగం. మండల సభ్యులుగా. దుర్గాదేవి. జయమ్మ .విజయ .మంజుల. వజ్రమ్మ .సుజాత. యాదమ్మ . సన్నాయిల విజయలక్ష్మి తదితరు పాల్గొన్నారు...

## ప్రతి పల్లె టీబి రహితంగా ఉండాలి

### - డాక్టర్ స్రవంతి

**పెన్ పహాడ్,జూలై 21,మన సాక్షి:**



గ్రామస్థాయి నుండి టీబి రాయిత గ్రామాలుగా అభివృద్ధి చెందాలని పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి అన్నారు. సోమవారం పల్లె దోవకాన భక్తాలాపురంలో శిబిర్ టు క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ ప్రతి పల్లెలు టీ బి రాయిత గ్రామాలుగా తీర్చిదిద్దటమే టి బి ముక్త్ భారత్ కార్యక్రమం అని అన్నారు .కార్యక్రమంలో భాగంగా భక్తాలాపురం గ్రామములో టీ బి నివారణ కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలను టిబి పరీక్షలు నిర్వహించగ 55 మంది తెమడ పరీక్షలు నిర్వహించి టిబి లక్షణాలు ఉన్న పలువురిని వైద్య పరీక్షల నిమిత్తం ఎక్స్ రే సూపూటం టెస్టులకు పంపడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ టీ బి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దగ్గు, తెమడ, ఆయాసం, ఆకలి మందగించడం ఎక్కువ రోజులు ఉన్నట్లయితే, పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించి జాగ్రత్తలు వహించాలని సూచించారు. టిబి రాహిత తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దానికి అనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూతరాజు శ్రీనివాస్, తంగేళ్ల చంద్రశేఖర్ రాజు, లింగాల రాజు, ఎల్ టి ప్రిన్స్, ఎన్ వెంకటరమణ, పి మన్నెమ్మ, ఏ సరిత, ఆశా కార్యకర్తలు ఎన్ రజిని, సుమలత, త్రివేణి, విజయ, రమణ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 18 కేజీల బంగారం చోరీ... సూర్యాపేటలో గోల్డ్ షాప్ లూటి..!

- గ్యాస్ కట్టర్ తో వెనకున్న షట్టర్ తొలగింపు
- దుకాణం వెనుక భాగం నుంచి షాపులోకి ఎంట్రీ
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ
- ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు

**సూర్యాపేట,జులై 21,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ చోరీ జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణంలోని ఎం జి రోడ్డులోని సాయి సంతోషి షాపు దుకాణదారుడు తెడ్ల కిషోర్ ఎప్పటిలాగే ఆదివారం దుకాణాన్ని మూసి వెళ్లాడు. సోమవారం ఉదయం షాపు ఓపెన్ చేసినప్పుడు చోరీ జరిగినట్లు గుర్తించాడు భారీగా బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించి అనంతరం మీడియాతో మాట్లాడారు. సాయి సంతోషి షాపు వెనక నుండి బాలాజీ గ్రాండ్ ఎదురుగా ఉన్న రెండు బాత్రూంలోకి హోలు పెట్టి గ్యాస్ కట్టర్లతో సెట్టర్లను కట్టు సేసి దొంగలు లోపలికి వెళ్లారని తెలిపారు. 2011లో పట్టణంలో మరో బంగారం షాపులో ఇదే తరహాలో బంగారం చోరీ జరిగిందని గుర్తు చేశారు. బంగారం చోరీ చేసిన దొంగల ముఠాని తొందరగా పట్టుకోడానికి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 15 నుంచి 18 కేజీల బంగారం దోచుకెళ్లినట్లు అంచనా వేస్తున్నామన్నారు. సమగ్ర విచారణ చేసి నిందితులను
తొందర్లోనే పట్టుకుంటామని
జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు...

# కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయాలి

- ఏఐసీసీ సెక్రెటరీ,జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్
- స్థానిక సంస్థల ఎన్నికలలో సమిష్టిగా పని చేయాలి
- ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**నల్లగొండ, జూలై 21, మన సాక్షి:**



సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేయాలని ఏఐసీసీ సెక్రెటరీ, జిల్లా ఇంచార్జ్ సంపత్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సోమవారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు.సంస్థగత పునర్నిర్మాణంలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ కుటుంబ పాలన సాగించిందని విమర్శించారు.తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తుందని వెల్లడించారు.రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ- ప్రభుత్వం జోడెడ్ల లాగా పనిచేస్తుందని అన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతనే మండల కాంగ్రెస్ పార్టీ కమిటీలను వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.జిల్లా కమిటీలో పనిచేసే వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు .అదేవిధంగా ప్రతనియోజకవర్గం నుంచి ఇద్దరికీ రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్, బోర్డు డైరెక్టర్లుగా సామాజిక సమతుల్యత పాటించి అవకాశం కల్పించడం జరుగుతుందని వెల్లడించారు.ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని తెలిపారు.పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు.త్వరలో జరిగే ఎన్నికలలో అందరూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసంసన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డులతో పాటు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య,పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ మాజీ ఎంపీపీ మనిమద్ది సుమన్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప్ రెడ్డి, ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, నల్గొండ పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జూలకంటి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లి సుభాష్ యాదవ్,
జూలకంటి శ్రీనివాస్, అరుణాకర్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి దుబ్బ అశోక్ సుందర్, చింత యాదగిరి,మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పాదం అనిల్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆగస్టు నెల నుంచి ఆసరా పెన్షన్ల మొత్తం పెంచాల్సిందే

- 13న హైదరాబాద్ లో లక్షలాది మందితో మహా ధర్నా
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**ఆమనగల్లు,జులై 21,మన సాక్షి:**




ఎన్నికల హామీ మేరకు ఆగస్టు నెల నుంచి ఆసరా చేయూత పెన్షన్ల మొత్తం పెంచాలని లేకుంటే సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దె దిగాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం ఆధ్వర్యంలో సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ పెన్షన్ మొత్తం పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక హామీని అమలు చేయకపోవడం సరికాదన్నారు. అధికార ప్రతి పక్షాలకు విమర్శించుకోవడం తప్ప ప్రజల బాధలు పట్టడం లేదని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని రూ.6 వేలకు వృద్ధులు వితంతువుల పెన్షన్ ను రూ.4వేలకు కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ తో ఆగస్టు 13న హైదరాబాద్ లో లక్షలాది మందితో మహా ధర్నా చేపట్ట నున్నట్లు ప్రకటించారు. ఎవ్వరికీ అవసరం లేని అందాల పోటీలు నిర్వహించడానికి ప్రభుత్వం వద్ద నిధులు ఉంటాయి కానీ పెన్షన్ మొత్తం పెంచడానికి ఎందుకు ఉండవని ప్రశ్నిష్టు నాలుగేళ్ల నుంచి వితంతువులు వృద్ధులు కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య,ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షుడు సలీం, రాములు ప్రధాన కార్యదర్శి మైసయ్య, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, మండల అధ్యక్షుడు భాస్కర్, రాజేశ్వర్ ,వెంకటేష్ సాయిలు, నరసింహ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి,జిల్లా అధ్యక్షుడు బాబు,నరసింహ, నాయకులు కృష్ణ,కిరణ్,శ్రీశైలం, రామచంద్ర,మల్లేష్,మైసయ్య,శ్రీరామ్,శ్రీనివాస్,రవేష్,వెంకటేష్,జంగయ్య,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులు,పాల్గొన్నారు.

# ఉచితాలు తగ్గించి ఉపాధి కల్పించాలి

- రాజకీయ నాయకుల భాష మారాలి
- సమాజంలో అవినీతి కట్టడికి కృషి చేయాలి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ, జూలై 21 ,మన సాక్షి:**



రాజకీయం పార్టీలు ఉచితలను కట్టడి చేసి యువతకు పని కల్పించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. సోమవారం నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉచితాలు ఇవ్వడం వల్ల ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలు ఇవ్వకుండా కట్టడి చేసే విధంగా సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ ,కేంద్ర ప్రభుత్వం ,చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మధ్యకాలంలో రాజకీయ నాయకుల భాష సరిగాలేదని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని వారు భాషను మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని దాన్ని కట్టడి కి రాజకీయ, నాయకులు, ఉద్యోగులు, భాగస్వామ్యం కావాలన్నారు. ఇంజనీరింగ్ వ్యవస్థలో అవినీతి విపరీతంగా పెరిగిందని అవినీతి కట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు అవినీతితో భవిష్యత్ తరాలకు ఆర్థికంగా ఇబ్బంది కలుగుతుందన్నారు. బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న వనరుల అనుసంధానం గానే ముందుకు సాగుతుందన్నారు.
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కవితపై వచ్చిన ఫిర్యాదులపై ఆయన స్పందిస్తూ పెద్దల సభ గౌరవం తగ్గే విధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు.

# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి ఎర్రజెండాకు తీరని లోటు



**మిర్యాలగూడ,జూలై 21, మన సాక్షి:**

సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్యుతానందన్ అకాల మరణం ఎర్రజెండాకు తీరనిలోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో అచ్యుతానంద చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగా చదువు లేకపోయినా కార్మిక నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి కేరళ ముఖ్యమంత్రిగా పని చేశారని ఆయన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. ఊహ వచ్చినాటి నుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించాలని చెప్పారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉండేవారని నిత్యం పేద ప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి, కేరళ నాయకత్వానికి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాడు, మండల కార్యదర్శులు రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, నాయకులు గుణగంటి రామచంద్రు, కోడిరెక్క మల్లయ్య, పిల్లుట్ల సైదులు, కరిమున్నిసా, అరుణ, పల్లా బిక్షం, నాగేష్, ఆశీర్వాదం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలి



**శంకర్‌పల్లి,జులై 21,మన సాక్షి:**

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులు అల్కలాంబ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో జరిగిన భారీ నిరసన ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ అణచి వేత ధోరణితో జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకులను బేషరతుగా విడుదల చెయ్యాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని నిరసన తెలిపారు. ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శ్రీజ్యోతి భీమ్ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి కమలాక్షి, జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ, చంద్రిక, రమాదేవి, శాంతమ్మ, జయ, కవిత, పార్వతి, సంధ్య, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు,జులై 21,మన సాక్షి:**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహా పాల్గొన్ని కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి ఖర్గే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, విజయ్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి, హలీం,యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,యత్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి,సురేష్ నాయక్,కరీం, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కుమార్ గౌడ్, పుసలి వెంకటేష్,శ్రీను నాయక్, బద్ది వెంకటేష్,రఫీ,వెంకట్ రెడ్డి,కాలే మల్లయ్య,రజాక్, గౌస్,లు పాల్గొన్నారు.

# వైభవంగా ఆషాఢ బోనాలు



**నాచారం,జులై21,మన సాక్షి:**

ఆషాడ బోనాలు నాచారంలో అంగరంగ వైభవంగా జరిగాయి. నాచారం కొన్నే ఇంద్రమ్మ గురువు చిలకలగూడ పద్మమ్మ ఆధ్వర్యంలో శివశక్తులతో ఒగ్గుజెగ్గులతో డిల్లెం బల్లెం డప్పులతో భారీగా బోనాలు ఎత్తుకొని నాచారం విలేజ్ నుండి మహంకాళి దేవాలయం వరకు అంగరంగ వైభవంగా బోనాల జాతర కొనసాగింది.అంతకంటే ముందు ఉదయం తెల్లవారుజాము నుండి కొన్నే ఇందిరమ్మ ఇలవేల్పైన రేణుక ఎల్లమ్మ, సమ్మక్క సారక్క తల్లికి ఉపవాసంతో నైవేద్యం, బోనం కుండలను పూజించి అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి బోనం కుండలను వేప కొమ్మలు పసుపు కుంకుమ తో బోనాలను ముస్తాబు చేసి, అమ్మవారికి సమర్పించారు.సాయంత్రం భారీ ఎత్తున బోనాలతో కొన్నే ఇందిరమ్మ శిష్యులతో నాచారం విలేజ్ నుండి మహంకాలమ్మ దేవాలయం వరకు భారీగా బోనాలతో డప్పు చప్పులతో బోనాలు తీశారు.బోనం ఎత్తుకున్న ఇందిరమ్మకు భక్తులు అడుగడుగునా కాళ్ళు మొక్కుతూ భక్తులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ బోనాల ఉత్సవాల్లో కొన్నే వెంకన్న, రాజ్ కుమార్, మహేష్, శ్రీధర్, రేణుక, సంగీత, సబిత, అఖిల్, పకృత, వెంకటమ్మ, సతీష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్‌లో కుట్టు మిషన్ పంపిణీ

**కంగ్టి, జూలై 21, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో సోమవారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్ పంపిణీ చేశారు. తడ్కల్ గ్రామానికి మొత్తం 40 కుట్టు మిషన్లు వచ్చాయని చెప్పారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. ఈ టీం శిక్షణ పూర్తి అవగానే రెండోసారి కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చెయ్యాలని కోరారు.ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ ఆలూరే మహానంద మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య సమస్త ఆధ్వర్యంలో శిక్షణతో పాటు సర్టిఫికెట్ 50 శాతం సబ్సిడీతో మిషన్ పంపిణీ చేస్తున్నమని ఆమె తెలిపారు. పై అధికారులకు చెప్పి రెండోసారి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని
ఆమె తెలిపారు. గ్రామ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై. మల్లారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ డాక్టర్ హమీద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద మల్లారెడ్డి, నాయకులు మనోహర్, బాబు సాబ్, బ్రహ్మానంద రెడ్డి, వీరేశం, సమీర్ , వివోఏ సవిత , వివో లీడర్ గంగమని, మహిళలు ఉన్నారు.

# 27న హెచ్ఎంఎస్ సమావేశం

**గోదావరిఖని,జూలై 21,మన సాక్షి:**

ఎచ్ఎంఎస్ యూనియన్ కు దూరమైన కార్యకర్తలకు,పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయడానికి ఈనెల 27 న స్థానిక ఆర్కే గార్డెన్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎమ్ఎస్ అధ్యక్షులు జక్కుల నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.హెచ్ఎంఎస్ యూనియన్ లో సంక్షోభం ఏర్పడిందని , రియాజ్ అహ్మద్ 30 ఏళ్ల నియంతృత్వ పోకడలతో కార్యకర్తలకు, యూనియన్ కు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పైరవీకారులకు అండగా ఉండి అసలు కార్యకర్తలను దూరం పెడుతూ,చాలామంది దగ్గర డబ్బులు తీసుకొని పనులు చేయలేదని ఆరోపించారు. 30 సంవత్సరాల నుండి కార్మికులను హెచ్ఎంఎస్ కు దూరం చేస్తూ సింగరేణి ఎలక్షన్లో మూడవ స్థానము నుండి 5వ స్థానంకు తీసుకువచ్చాడని విమర్శించారు. హెచ్ ఎం ఎస్ దూరమైన కార్యకర్తలకు, పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయడానికి ఈ నెల 27న ఆర్కే గార్డెన్లో 500 మందితో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర, కేంద్రాల నుండి నాయకులు రానున్నారని, హెచ్ ఎం ఎస్ భవిష్యత్తుపై చర్చించనున్నట్లు తెలిపారు.

# బెదిరింపులు తాళలేక మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య..!

**చింతపల్లి,జులై 21,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని బద్దవారిగూడెం గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య (55) బెదిరింపులు తాళలేక మనస్థాపానికి గురై తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చింతపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన విరాల ప్రకారం వింజమూరు గ్రామ పరిధిలోని బద్ద వారి గూడెం గ్రామానికి చెందిన కడారి చంద్రయ్య వ్యవసాయ పనులు చేసుకుంటూ తనకు ఉన్న పొలంలో గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి ప్రతి రోజు లాగే తన గొర్రెలను మేపి గొర్రెల మంద వద్ద కా పల ఉండే చంద్రయ్య ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం గొర్రెల మంద వద్ద పక్కనే ఉన్న చెట్టుకు ఉ రి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో మృతిని కుమారుడు కడారి నరేందర్ పొలం వద్దకు వెళ్లి చూడగా అతని తండ్రి చంద్రయ్య వేప చెట్టుకు త్రాడుతో ఉరివేసుకొని మృతి చెందిన విషయం గమనించాడు. తండ్రి వేప చెట్టుకు వేలాడి ఉండడం చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వివరాలు సేకరించి పంచనామా నిర్వహించారు. అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. ఈ మేరకు మృతుని భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కురంపల్లి గ్రామానికి చెందిన వారాల రామచంద్రయ్య, అతని కుమారుడు వారాల జగదీష్, కనకటి ఈశ్వరమ్మ, వారాల రేణుక, వారాల రామేశ్వరమ్మ, అను వ్యక్తులు గత కొంతకాలంగా నా భర్తను వేధింపులకు గురి చేస్తున్నారని దీంతో నా భర్త వారి వేధింపులకు భయపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆమె పోలీసులకు వివరించారు. మృతుడి భార్య కడారి ముత్యాలు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి పేర్కొన్నారు.

# తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి,జూలై 21,మన సాక్షి:**



ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం తారా నగర్ తుల్జా భవాని అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ తన మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు హైదరాబాదు, అలాగే కాంగ్రెస్ పార్టీ అంచలంచలుగా అభివృద్ధి చెంది అన్ని రంగాలలో సీనియర్ నాయకులతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన బాగుందని ప్రజలు భావిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, మహిళా సంఘాలు, మహిళలకు ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, వృద్ధులకు పెన్షన్లు, రైతు భరోసా, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయడంలో నిమగ్నమయ్యారని జరిపేటి జైపాల్ స్పష్టం చేశారు, రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అఖండ విజయం సాధించి గెలుపొందుతారని జైపాల్ పేర్కొన్నారు, ఇప్పటికైనా హైదరాబాద్ నగర ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే శంకర్పల్లి చేవెళ్ల, రంగారెడ్డి పటాన్చెరువు కృష్ణారెడ్డిపేట, షాద్నగర్, రాజాపూర్ జడ్చర్ల, కేశంపేట గండిమైసి ఆమనగల్, నవాబుపేట, కారుర్, రాజాపూర్, మండలాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు అఖండ విజయంతో గెలుస్తారని తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య

**గోదావరిఖని,జూలై 21,మన సాక్షి:**



అనారోగ్యంతో బాధపడుతూ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం స్థానిక కాకతీయ నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి కనకం రాములు కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో రేకుల ఇనుప వైపుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య కనకం భూమమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# ఘనంగా మల్లికార్జున కర్గే జన్మదినోత్సవం



**శేరిలింగంపల్లి,జూలై 21,మన సాక్షి:**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలను సోమవారం ఎంపీసీ రాష్ట్ర చైర్మన్ జరిపేటి జైపాల్ కార్యాలయంలో కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఆయన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు తినిపించారు, అనంతరం జరిపేటి జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం చిన్న వయసు నుండి నేను పోరాటం చేస్తూనే ఉన్నానని తోటి కార్యకర్తలకు చెప్పారు. ఎన్ని పార్టీలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఉన్నందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నన్ను గుర్తించి ఒక సీనియర్ నేతగా నన్ను భావించి పెద్ద పదవులు నాకివ్వడం గర్వకారణంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉంటానని హామీ ఇచ్చారు, దీంతో సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రాజు, రాజేంద్ర, కవిరాజ్, సూర్య రాథోడ్, జహంగీర్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఏగుపాటి రాంబాబు..!



**కల్లూరు జూలై 21,మన సాక్షి:**

యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ నందు సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 26 మంది సభ్యులతో కూడిన గ్రామ కమిటీలో గ్రామ అధ్యక్షుడిగా ఏగుపాటి రాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బీరవల్లి రవి, నేరెళ్ల రాము. ప్రధాన కార్యదర్శిగా నల్లగట్ల సత్యానందం, కొలికపోగు కృష్ణ. కోశాధికారిగా కోట నాగరాజు ను మిగతా 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతన గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏగుపాటి రాంబాబు మాట్లాడుతూ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేతల మద్దతుతో గ్రామాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# మండల టాపర్ మమతకు ఆర్థిక సహాయం



**కోటగిరి, జులై 21, మన సాక్షి:**

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల జల్లాపల్లి ఫారం గ్రామానికి చెందిన ధరావత్ మమత,పదవ తరగతిలో మండల్ టాపర్ గా,ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకును, ఇప్పుడు ఐఐటీ లో సీటు సాధించడం పోతంగల్ మండలానికే కాకుండా బాన్సువాడ నియోజకవర్గం లోని విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, బీజేపీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ 5 వేల రూపాయలు సహాయం అందజేశారు. ఇంకా ముందు ముందు ఉన్నత చదువుకు కావలసిన సౌకర్యాలు కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కల్పిస్తానని అండగా ఉంటానని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మర్కెలి ప్రకాష్ పటేల్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాజు పటేల్,మక్కయ్య, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పటేల్, సంజీవ్ కుమార్, కిరణ్ సెట్ , దరావత్ రాజు, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గోదావరిఖని టౌన్,జూలై 21,మన సాక్షి:**

స్థానిక అడ్డగుంటపల్లిలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2000 విద్యా సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సింగరేణి ఇల్లందు క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లోని గత మధుర స్మృతులు గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆట, పాటలతో నృత్యాలు చేశారు. పాఠశాల డైరెక్టర్ అరుకాల రామచంద్రారెడ్డి, పద్మ లను పూర్వ విద్యార్థులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నూతన ఎస్ఐ రాజకుమార్‌కు సన్మానం

**కొడంగల్,జూలై 21,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం నూతన ఎస్ఐ బంగారు రాజకుమార్ ను పూలమాలతో శలవాలతో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మల్కాయ గౌడ్, శ్రీనివాస్,అయూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హన్మంతు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



**కల్లూరు,జులై 21,మన సాక్షి:**

వ్యవసాయం మార్కెట్ కార్యాలయం నందు సోమవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నది బి.ఆర్.యస్ పార్టీ వాళ్ళు చర్చకు సిద్ధం అంటే చెప్పండి మండలం లో ఎ గ్రామ పంచాయతీని అయినా సెలక్ట్ చేసి చెప్పండి ఆ గ్రామంలో చర్చ పెడదాం అని ఆమె అన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య 15 ఏళ్ళ పాలనా లో జరిగిన అభివృద్ధి గురించి మీరు చెప్పండి మా ఎమ్మెల్యే 19 నెలల కాలంలో అభివృద్ధిని మేము చూపిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లక్కీనేని కృష్ణ, బాగం ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యం బాబు,ఆళ్లకుంట నరసింహారావు, పెద్దబోయిన శ్రీనివాస్ రావు, తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, భైర్ల కాంతారావు, మట్టా రామకృష్ణ, శివకుమార్ నాయక్, పంతులు నాయక్, యస్ కె బాజి, తురాబలి, మూకర విజయ రావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు



**శివంపేట,జూలై 21,మన సాక్షి:**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామ దేవతల దేవాలయాల వద్ద లైట్లు మైకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. బోనాల పండుగ సందర్భంగా రంగా రంగా వైభవంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో వారి డప్పు చప్పుడులతో ఆట పాటలతో పోతరాజు వేషధారాలతో యువకులు ఆనందచాల మధ్య ఘనంగా బోనాల పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. డీజే ఒకరికొకరు పాటలు పాడుతూ ఆట ఆడుతూ బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ దేవతలైన నల్ల పోచమ్మ ముత్యాలమ్మ. అమ్మవార్లకు ధూపాదీపా నైవేద్యాలు సమర్పించి తమ తమ మొక్కలను చెల్లించుకున్నారు. గ్రామదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలని బాగా వర్షాలు కోరువాలని మొక్కలను అమ్మవారి ఆశీస్సులు తీసుకొని మొక్కలు చెల్లించుకొని అమ్మవారిని వేడుకున్నారు. ఈ బోనాల పండుగ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ కుమార్ గుప్తా. బి అంజయ్య వారాల గణేష్. ఎండి దావూద్. గౌరీ శంకర్ తిరుపతి రాథోడ్. ఈ శ్రీనివాస్ గౌడ్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐని సన్మానించిన వికలాంగులు

**ధర్మారం,జులై 21,మన సాక్షి:**



ధర్మారం మండల కేంద్రంలోని వికలాంగుల అధ్యక్షులు గుమ్మడి రమేష్ స్థానిక ఎం ప్రవీణ్ కుమార్, నుసన్మానించడం జరిగింది. స్థానిక ఎస్ ఐ,ఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుల ఏ సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్మడి రమేష్, గౌరవ అధ్యక్షులు పానగంటి గంగయ్య,ఉపాధ్యక్షులు అంజయ్య, కార్యవర్గ సభ్యులు కందుకూరి విద్యా రూపాచారి, మోతే కనకయ్య, గుర్రాల రాజేశం, జాడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శివంపేట,జూలై 21,మన సాక్షి:**



శివంపేట మండలంలోని మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పాంబండ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పోతులబోగుల డా పరిధిలో విద్యుత్ సరఫరం నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ సాంకేతిక పరంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం పడుతుందని వారు తెలిపారు. లైన్మెన్ నరేష్ తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆమనగల్లు,జులై 21,మన సాక్షి:**

లయన్స్ క్లబ్ అఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు జిల్లా చైర్మన్ అర్థ మనోహర్ ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. నిరు పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు ఉంటాయని అన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఏం చంద్రశేఖర్ 54 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రికు తరలించి నట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అర్థ మనోహర్, కార్యదర్శి గంప శ్రీనివాసులు, నటరాజ్ యాదయ్య,క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కొరివి వెంకటయ్య,దూదే రాజేందర్, కర్నాటి కొండల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి బృందం, గుజ్జరీ శ్రీనివాస్,లు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగులకు అలర్ట్.. ఆరు నెలల పాటు ఆంక్షలు

తెలంగాణ: జెన్కో ఉద్యోగులు ఆరు నెలల పాటు సమ్మెలు చేయకుండా నిషేధం విధించారు. జూలై 27 నుండి ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఉన్నతాధికారులు తెలిపారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్, 1971 ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (%ట+ూాణజూ%) రూ. 600 కోట్ల రూ. 188 కోట్ల ఉద్యోగులకు అలర్ట్. రానున్న ఆరు నెలల పాటు ఉద్యోగులు ఎలాంటి సమ్మెలు చేయడానికి వీల్లేదు. జూలై 27 నుంచి ఈ నిషేధ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు సర్కార్ జీవో విడుదల చేసింది. ప్రజా ప్రయోజనార్థం జెన్కోలో సమ్మెలను నిషేధించడం జరిగిందని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఎసెన్షియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్, 1971 ప్రకారం



ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్మయం తీసుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరా అనేది అత్యవసర సేవ కాబట్టి, సమ్మెల వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఇదిలా ఉండగా, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పెండింగ్ బిల్లుల వసూలుకు విస్తృత కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా చెల్లింపులు చేయని కారణంగా సేవలు నిలిపివేయబడిన హై టెన్షన్ వినియోగ దారుల నుండి బకాయిల వసూలుపై దృష్టి సారించింది.తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంతో సహా 15 జిల్లాల్లో 728 పనిచేయని కనెక్షన్లు ఉన్నాయి. వీటి మొత్తం బకాయిలు రూ. 600 కోట్లుగా ఉన్నాయి. అంతేకాకుండా, సుమారు 9.19 లక్షల లో టెన్షన్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది. వీటి ద్వారా మరో రూ. 188 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది.

బిల్లులు చెల్లించని వారి ప్రాంగణాల వెలుపల, కంపెనీ పేరు, మొత్తం బకాయిలను ప్రదర్శిస్తూ ప్రజా నోటీసు బోర్డులను ఏర్పాటు చేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ మొహమ్మద్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. డిస్కం గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక, ప్రభుత్వ రంగాలతో సహా 1.11 కోట్ల కంటే ఎక్కువ విద్యుత్ కనెక్షన్లను నిర్వహిస్తోందని చెప్పారు. విద్యుత్ బిల్లుల వసూళ్లలో పారదర్శకతను పెంచడం, బకాయిలను త్వరగా రాబట్టడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశ్యమని మొహమ్మద్ ముషారఫ్ ఫరూఖీ అన్నారు.

# భారీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి.. వచ్చే ఏడాది నాటికి అందుబాటులోకి

వరంగల్: ఒకప్పుడు గవర్నమెంట్ హస్పిటల్ అంటే.. నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నట్లుండేవి పరిస్థితులు. అయతే ప్రభుత్వాల చొరవ వల్ల ఈ పరిస్థితి మారుతోంది. నేడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. కొన్ని చోట్ల అధికారులు, వైద్యుల కృషి వల్ల ప్రైవేటు ఆస్పత్రిలో కన్నా మంచి సేవలు, సదుపాయాలు కలిగి ఉంటున్నాయి. ఈ క్రమంలో సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాన్యుల కోసం ఏకంగా 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురాబోతుంది.

వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న ఈ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిని వచ్చే సంవత్సరం అనగా 2026, డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. వచ్చే డిసెంబరు నెలాఖరులోపు ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం వరంగల్ కలెక్టర్ ఎంజీఎం ఆసుపత్రిలోని వివిధ వైద్య విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనేక అంశాలపై చర్చించారు.

కొత్తగా నిర్మిస్తున్న మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలోని 24 అంతస్తులను.. వైద్య విభాగాల వారీగా కేటాయించారు. వేర్వేరు అంతస్తుల్లో.. వేర్వేరు వైద్య విభాగాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి ఏమేం కావాలో నివేదిక తయారు చేసి.. జులై నెలాఖరులోగా అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

**అంతస్తుల వారిగా కేటాయింపులు ఇలా..**

ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ కింద బేస్‌మెంట్ ప్రాంతంలో మెడికల్ ఆంకాలజీ అనగా క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్‌లో అత్యవసర విభాగం, వృద్ధుల ఓపీ సేవలు, ఐసీయూ, ఫార్మసీ, సీటీ స్కాన్, న్యూబర్న్, లేబర్, మెడికల్ ఐసీయూ, ఆర్ఐసీయూ, ట్రామా ఐసీయూ, ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ, జనరల్ సర్జరీ, కలర్ డాప్లర్,ఆర్థోపెడిక్ విభాగాలు రానున్నాయి.

1వ అంతస్తులో: ఈఎన్‌టీ, రుమటాలజీ, ఓపీ సేవలు, డెర్మటాలజీ, న్యూరోసర్జరీ, జనరల్ మెడిసిన్, ఎండోస్కోపి, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, డీఎస్‌ఏ, డెమో రూంలకు కేటాయించారు. 2వ అంతస్తులో: పిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం, ఐసీయూ వార్డులు, నియోనాటల్ కేర్ యూనిట్‌కు కేటాయించారు. 3వ: ఐవీఎఫ్(సంతాన సాఫల్య కేంద్రం) వార్డు, ఆర్ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు (సుమారు 10 వరకు).

4వ: ఈఎన్‌టీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు 5వ: డెంటల్ వార్డులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్(బీఎంటీ) యూనిట్, జనరల్ సర్జికల్ డెమో, జనరల్ మెడిసిన్‌కు కేటాయించారు. 6వ: ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ వార్డు 7వ: ఎలక్ట్రికల్, ప్లంబింగ్ సేవలు 8వ: ఒబెసిటీ, గైనాకలజీ, ఈఎన్‌టీ, పీడియాట్రిక్ వార్డు,

9వ: మెడికల్ ఆంకాలజీ, శ్వాసకోశ వ్యాధులు, సర్జికల్ వార్డు 10వ: ప్లాస్టిక్ సర్జరీ, డెర్మటాలజీ 11వ: ఎండో క్రైనాలజీ, వృద్ధులు, రోగనిరోధక వ్యవస్థను కోల్పోయిన వారికి, మానసిక, డ్రగ్స్ అలవాటు బారినపడిన వారి చికిత్స వార్డులు.12వ: సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, మానసిక రోగులు, మెడికల్ వార్డు ఏర్పాటు చేయనున్నారు. 13, 14వ అంతస్తుల్లో: సెమీ, వీఐపీ ప్రైవేటు గదులు 15వ: బ్లడ్‌బ్యాంకు ఏర్పాటు చేయనున్నారు.

# హిందువులంతా పాతబస్తీకి తిరిగిరండి

తెలంగాణ: పాతబస్తీలో హిందువుల ఓటు బ్యాంకు పెరగాలని, ఉగ్రవాద దాడులకు భయపడి వెళ్లిన వారంతా తిరిగి రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. బోనాల సందర్భంగా నగరంలోని ఆలయాలను సందర్శించిన ఆయన, హిందూ ఉత్సవాలకు నిధులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. పన్నులు కట్టకుండా దాడులు చేసే సంస్కృతి పాతబస్తీలో ఉందని, అది మారాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీలోని దేవాలయాలకు ప్రత్యేక నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు.

పాతబస్తీలో హిందువుల ఓటు బ్యాంకింగ్ పెరగాలని, ఉగ్రవాద దాడులకు భయపడి వెళ్లిన



వారంతా మళ్లీ తిరిగి రావాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. భాగ్యనగరంలో జరిగిన బోనాల సందర్భంగా అన్ని ఆలయాలను సందర్శించిన బండి సంజయ్.. అనంతరం సింహవాహిని అమ్మవారి ఆలయం వద్ద మాట్లాడారు. తెలంగాణలో హిందూ ఉత్సవాలు నిర్వహించడానికి చేతులు చాపాల్సిన పరిస్థితి వచ్చిందంటూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

టెర్రరిస్ట్ బాంబులకు భయపడి, జిహాదీ ఉగ్రవాదుల ఆగడాలకు భయపడి పాత బస్తీ నుంచి వెళ్లిపోయిన ప్రతీ హిందువూ తిరిగి రావాలని బండి సంజయ్ కోరారు. పాతబస్తీకి తిరిగి వచ్చిన హిందువులందర్నీ కాపాడుకుంటానని ఆయన మాట ఇచ్చారు. హిందువులు అందరూ ఓటు బ్యాంక్‌గా మారాల్సిన సమయం వచ్చిందని, హిందూ సమాజం వాళ్లందర్నీ కాపాడుకుంటుందని సింహవాహిని అమ్మవారి సాక్షిగా బండి సంజయ్ చెప్పారు.

తెలంగాణ రాష్ట్రంలో ఏ పండుగ చేసుకోవా లనుకున్నా నిధులు లేవని, మా జాతర చేసుకుం టాం సాయం చేయండి అంటూ ప్రభుత్వాన్ని అడుక్కునే పరిస్థితి వచ్చిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి విమర్శలు చేశారు. హిందువులు ట్యాక్స్‌లు కడుతుంటే పాతబస్తీలో ఉన్నవాళ్లు బతుకుతున్నారంటూ ఘాటు విమర్శలు చేశారు. పాత బస్తీలో ఉన్నవాళ్లు ప్రభుత్వానికి ట్యాక్స్‌లు కట్టరని, కరెంట్ బిల్లులు చెల్లించరని బండి సంజయ్ ఆరోపణలు చేశారు.

కరెంట్ బిల్లులు కట్టమంటే దాడులు చేస్తారని.. కానీ ఇదే పాతబస్తీలో ఉన్న ప్రతీ హిందువు మొదటి రోజునే కరెంట్ బిల్లులు, నల్లా బిల్లులు అన్నీ చెల్లిస్తారని బండి సంజయ్ చెప్పారు. పన్నులు చెల్లించకుండా దాడులు చేసే సంస్కృతి పాత బస్తీలో ఉందని, అది మారాలంటే తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజ్యం రావాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు.

# చేతి పంపులు ప్రారంభం



**వైరా,జులై 21,మనసాక్షి:**

మండల కేంద్రము లో పెద్దరామపురం, పల్లి పాడు, గండుగులపాడు , తెలగవరం గ్రామంలలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను సోమవారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తెళ్ళ ఎబినేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి,ఏఐసిసి నాయకులు నాచుముత్తు సందర్ రాజు,పాస్టర్ మేడి మేషక్,పౌలు,జకరయ్య,యోహన్, తీమోతి,పలువురు పాల్గొన్నారు.

# భారీ చోరీ.. 18 కేజీల బంగారం అపహరణ

సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని సాయి సంతోషి జువెల్లర్స్‌లో భారీ దోపిడీ జరిగింది. దుండగులు ఏకంగా 18 కిలోల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత జరిగిన ఈ చోరీ జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. దొంగలు షాపు వెనుక గోడకు రంధ్రం చేసి, గ్యాస్ కట్టర్‌తో లాకర్లు ధ్వంసం చేసి బంగారాన్ని దోచుకెళ్లారు. ఉదయం యజమాని చోరీని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ దోపిడి జరిగింది. స్థానికంగా ఉన్న సాయి సంతోషి జువెల్లర్స్‌లో దుండుగులు చోరీకి పాల్పడ్డారు. ఏకంగా 18 కిలోల బంగారాన్ని దోచుకెళ్లారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. దొంగల ముఠా పథకం ప్రకారం ఈ చోరీకి పాల్పడింది. షాపు వెనుక భాగాన్ని లక్ష్యంగా చేసుకుని.. ఒకవైపు గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించారు. అనంతరం గ్యాస్ కట్టర్ సాయంతో లాకర్లు ధ్వంసం చేశారు. అనంతరం షాపులో ఉన్న మొత్తం బంగారాన్ని దోచుకెళ్లారు. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి తర్వాత జరిగినట్లు పోలీసులు



అనుమానిస్తున్నారు. సోమవారం ఉదయం షాపు తెరిచేందుకు వచ్చిన యజమాని చోరీని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ ప్రసన్న కుమార్ నేతృత్వంలో దొంగలను పట్టుకునేందుకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలంలో అణువణువు గాలిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు పారిపోయే అవకాశం ఉన్న నేపథ్యంలో సరిహద్దుల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.

తెలంగాణలో ఇటీవల కాలంలో ఇలాంటి భారీ దొంగతనాలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి, ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్‌లో కోహినూర్ జువెల్లర్స్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలో భారీ చోరీ జరిగింది. జూబ్లీహిల్స్‌లోని కోహినూర్ జువెల్లర్స్‌లో సుమారు 15 కోట్ల రూపాయల విలువైన వజ్రాభరణాలను దొంగలు దోచుకెళ్లారు. ఇది రాష్ట్రంలో సంచలనం సృష్టించింది.

ఏడాది మార్చిలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో ధ్వంసం చేసి సుమారు 50 లక్షల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. ఏప్రిల్ నెలలో వరంగల్ నగరంలో వరుసగా పదుల సంఖ్యలో ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. విలువైన వస్తువులు, నగదు మాయమయ్యాయి. నెల క్రితం ఖమ్మం నగరంలోని ఒక బంగారం షాపులో సుమారు 8 కేజీల బంగారాన్ని దొంగలు అపహరించారు. తాజాగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో 18 కేజీల బంగారం అపహరించుకెళ్లారు.

# భార్య చేతిలో మరో భర్త బలి..

వికారాబాద్: జిల్లా తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్తను ఓ భార్య కిరాతకంగా హతమార్చింది. తండ్రితో కలిసి దారుణానికి ఒడిగట్టింది. భార్య ప్రవర్తన సరిగా లేకపోవడంతో మందలించాడని హతమార్చింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మేఘాలయ హనీమూన్ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. పెళ్లైన వారం రోజులకే ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను హత మార్చిందో ప్రబుద్ధురాలు. ఆ తర్వాత తెలంగాణ గద్వాల పట్టణంలోనూ మరో దారుణం వెలుగులోకి వచ్చింది. పెళ్లైన 29 రోజులకే ప్రియుడితో కలిసి భర్తను భార్యే కిరాతకంగా హత్య చేయించింది. ఇటీవల నల్గొండ జిల్లాలోనూ ఓ భార్య వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను చంపేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికింది. ఇలా భార్యల చేతిలో భర్తలు హతమవుతున్న ఘటనలు కలవరానికి గురి చేస్తున్నాయి. తాజాగా.. వికారా బాద్ జిల్లాలోనూ ఓ వ్యక్తి భార్య చేతిలో హతమ య్యాడు. తండ్రితో కలిసి భర్తను దారుణంగా హతమార్చిందో మహిళ.

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డిపల్లి వెంకటేష్‌ను అతని భార్య జయశ్రీ తన తండ్రి పందరితో కలిసి హత్య చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పదేళ్ల క్రితం వెంకటే ష్, జయశ్రీల వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు సంతానం. అయితే, జయశ్రీ ప్రవర్తన సరిగా లేకపోవడంతో వెంకటేష్ పలుమార్లు ఆమెను మందలించినట్లు తెలుస్తోంది. దీంతో ఎలాగైనా భర్తను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న జయశ్రీ.. తన తండ్రి పండరితో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడింది. ఇంట్లోనే వెంకటేష్ గొంతు నులిమి హత్య చేసింది. ఈ ఘటనపై కరన్‌కోట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు జయశ్రీ, పండరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాలు, భార్య ప్రవర్తన వంటి అంశాలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక తమిళనాడు లోనూ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళ భర్తను హతమార్చింది. సాంబారులో పురుగుల మందు కలిపి దారుణానికి ఒడిగట్టింది. మొదటిసారి దానిమ్మ రంసంలో విషం కలిపిన భార్య.. ఆ ప్లాన్ బెడిసికొట్టడంతో రెండోసారి సాంబారులో విషం కలిపి భర్తను చంపేసింది.

# క్యాన్సర్ విరుగుడు బ్యాక్టీరియా గుర్తింపు..!

రంగారెడ్డి: ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న క్యాన్సర్ వ్యాధికి విరుగుడు రంగారెడ్డి జిల్లా నేలలో లభించింది. జిల్లాలోని వ్యవసాయ పొలాల నుంచి సేకరించిన నేల బ్యాక్టీరియాలో యాంటీమైక్రోబియల్, క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగిన కొత్త జాతులను శాస్త్రవేత్తలు గుర్తించారు. అలగప్ప విశ్వవిద్యాలయ పరిశోధకుడు సంజీవ్ కుమార్ సింగ్ బృందం 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్'తో సహా నాలుగు బ్యాక్టీరియా జాతులను గుర్తించింది. ఈ జాతులు ఫ్యూసెమైసిన్ వంటి సమ్మేళనాలను ఉత్పత్తి చేసి, యాంటీ-ట్యూమర్ లక్షణాలు కలిగి ఉన్నాయని తేలింది. భవిష్యత్తులో క్యాన్సర్ చికిత్సలో ఇది కీలక పాత్ర పోషించవచ్చని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను పట్టిపీడిస్తున్న పెను భూతం క్యాన్సర్. వివిధ రకాల క్యాన్సర్ల బారిన పడి ప్రతీ ఏటా లక్షల మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ మరణాల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. దురదృష్టవశాత్తు మన దేశంలో కూడా క్యాన్సర్ మరణాల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. జీవనశైలిలో మార్పులు, పర్యావరణ కాలుష్యం, సరైన అవగాహన లేకపోవడం, ఆలస్యంగా వ్యాధి నిర్ధారణ వంటి అనేక కారణాల వల్ల ఈ సంఖ్య



క్రమంగా పెరుగుతూ వస్తోంది.

అయితే ప్రపంచాన్ని పీడుస్తున్న క్యాన్సర్‌కు చెక్ పెట్టే అద్భుత ఔషధ గుణాలు రంగారెడ్డి జిల్లా నేలలో బయటపడ్డాయి. జిల్లాలోని వ్యవసాయ పొలాల నుంచి సేకరించిన నేల బ్యాక్టీరియాలో కొత్త జాతులను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా యాంటీమైక్రోబియల్ (సూక్ష్మజీవులను నిరోధించే) క్యాన్సర్ నిరోధక లక్షణాలు కలిగిన జీవక్రియాశీల సహజ సమ్మేళనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని వెల్లడించారు.

తమిళనాడు అలగప్ప విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంజీవ్ కుమార్ సింగ్, అతని సహచరులు ఈ పరిశోధనను నిర్వహించారు. ఈ అధ్యయనంలో క్లెబ్సియెల్లా న్యుమోనియే, క్లెబ్సియెల్లా క్వాసిన్యుమోనియే, స్ట్రెప్టోమైసెస్ మినుటిస్క్లెరోటికస్, స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్ అనే నాలుగు బ్యాక్టీరియా జాతులను వేరు చేశారు. ఈ జాతుల జన్యుక్రమాలను జన్ బ్యాంక్‌లో పరీక్షలు నిర్వహించారు. వీటిలో 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్' జాతి అత్యధిక యాంటిజనటిక్ యాక్టివిటీని కలిగి ఉంది. రంగారెడ్డి జిల్లాలోని రైజోస్పియర్ నేల నుంచి బ్యాక్టీరియా జాతులను సేకరించి, బయోకెమికల్, మాలిక్యులర్, ఫైలోజెనెటిక్ విశ్లేషణల ద్వారా వీటిని గుర్తించారు. అధునాతన కంప్యూటేషనల్ మోడళ్లను ఉపయోగించి ప్రయోగశాలలో ఆప్టిమైజేషన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. 'స్ట్రెప్టోమైసెస్ ఫ్యూసెటియస్' అనే బ్యాక్టీరియా జాతికి ఫ్యూసెమైసిన్ అనే సమ్మేళనాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యంతో పాటు.. యాంటీ బాక్టీరియల్, యాంటీ-ట్యూమర్ లక్షణాలు ఉన్నాయి. ఈ బ్యాక్టీరియా జాతులు బయోటెక్నాలాజికల్ ప్రక్రియల ద్వారా సహజ చికిత్సా సమ్మేళనాలను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. భవిష్యత్తులో క్యాన్సర్ వంటి వ్యాధులకు కొత్త చికిత్సా పద్ధతులను కనుగొనడంలో ఈ బ్యాక్టీరియా కీలక పాత్ర పోషించగలదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# మరో భారీ బస్ టెర్మినల్.. అత్యాధునిక సౌకర్యాలతో...



హైదరాబాద్: నగరంలో ట్రాఫిక్ తగ్గించడానికి, జిల్లాలు, ఇతర రాష్ట్రాల బస్సుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఆరాంఘర్ వద్ద కొత్త అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. దీనికోసం 44 పక్కన 7.22 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఈ టెర్మినల్ నిర్మాణంపై కీలక అప్డేట్ ఇచ్చారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ బస్ టెర్మినల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇది దక్షిణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుండి వచ్చే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందన్నారు. భూసేకరణ పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు.

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి, ముఖ్యంగా జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే బస్సుల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఆరాంఘర్ వద్ద కొత్త అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ జూబ్లీ బస్ స్టేషన్‌ప్రధాన బస్ టెర్మినల్స్‌గా ఉన్నాయి. అయితే, నగర విస్తరణ, జనాభా పెరుగుదలతో ఈ టెర్మినల్స్‌పై భారం పెరుగుతోంది. ఇక్కడి రోడ్లపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారంగా.. అలాగే నగరం లోపలికి జిల్లా బస్సులు రాకుండా అడ్డుకోవడానికి ఆరాంఘర్ వద్ద కొత్త టెర్మినల్‌ను నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తోంది.

జాతీయ రహదారి 44 పక్కన ఉన్న ఆరాంఘర్ ఎక్స్ రోడ్ వద్ద 7.22 ఎకరాల స్థలాన్ని ఈ బస్ టెర్మినల్ కోసం గుర్తించారు. ఈ స్థలంలో ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ భవనాలు ఉన్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించడానికి అంగీకరించింది. ఈ భూమిని అధికారికంగా బస్ టెర్మినల్ కోసం కేటాయించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 జనవరిలో రెవెన్యూ శాఖకు లేఖ రాశారు. ఈ కొత్త టెర్మినల్ నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని, ముఖ్యంగా శంషాబాద్ విమానాశ్రయం వైపు వెళ్లే ప్రయాణికులకు, ఐటీ ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త బస్ టెర్మినల్ ఏర్పాటుపై తాజాగా మంత్రి పొన్నం కీలక ప్రకటన చేశారు. అత్యాధునిక సౌకర్యాలతో కొత్త బస్ టెర్మినల్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

'ఆనాటి అవసరాల కోసం ఎంజీబస్ స్టేషన్ నిర్మించారు. ఉత్తర తెలంగాణ ప్రజల సౌకర్యార్థం జేబీఎస్ నిర్మించారు. ప్రస్తుతం బస్ స్టేషన్ అవసరం ఏర్పడింది. అందుకే దక్షిణ తెలంగాణ ప్రజలకు ఈజీ అయ్యేందుకు అరాంఘర్ ప్రాంతంలో స్థల పరిశీలన చేస్తున్నాం. అక్కడ కాకుంటే మరో ప్రత్యామ్నాయ ప్రాంతం చూస్తాం. అత్యాధునిక సౌకర్యాలతో బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం. నగరం వేగంగా విస్తరణ అవుతోంది. ఫ్యూచర్ సిటీ ప్రాంతంలోనూ బస్ స్టేషన్లకు స్థలం ఇవ్వాలని ప్రతిపాదన పెట్టాం. మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సుల సంఖ్య పెరుగుతోంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం. మహిళా సంఘాల సహకారంతో ఈ బస్సులు కొనుగోలు చేస్తున్నాం. కొత్త ఉద్యోగాలు ఇస్తున్నాం. మోడ్రన్ లుక్ విత్ మోడ్రన్ ఫెసిలిటీస్‌తో కొత్త బస్ స్టాండ్ ఏర్పాటు చేస్తాం. నల్గొండ, మహబూబ్‌నగర్, ఏపీ, కర్ణాటక ప్రాంతాలకు ఈజీగా చేరుకునే విధంగా నగరంలో కొత్త బస్టాండ్ ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం భూసేకరణ పనులు సాగుతున్నాయి.' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# రాజాసింగ్ యూటర్న్ తీసుకున్నట్లేనా..?

గోషామహల్: ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయగా, పార్టీ దాన్ని ఆమోదించింది. అయితే ఎమ్మెల్యే పదవికి మాత్రం ఆయన రాజీనామా చేయలేదు. రాజీనామా అంశం పై కీలక కామెంట్స్ చేశారు. అధిష్టానం ఆదేశిస్తేనే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేసారు. చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పోరాడుతానని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఆయన తిరిగి బీజేపీలోకి వచ్చే సంకేతాలని విశ్లేషకులు భావిస్తున్నారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావును నియమించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ పదవికి తాను కూడా ఆశించి నప్పటికీ.. పార్టీ తనను నామినేషన్ దాఖలు చేయ కుండా అడ్డుకుందని ఆయన ఆరోపించారు. పార్టీ నిర్ణయాలు కార్యకర్తల ఆశల ను, కష్టాన్ని దెబ్బతీస్తు న్నాయని, కొందరు స్వార్థ ప్రయోజనాలతో కేంద్ర నాయకత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని రాజాసింగ్ రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

# టీటీడీ కొత్త ఆలోచన..

తిరుమల: గతంలో కొందరు అన్యమతస్థులు టీటీడీలో చేరడంతో వివాదం నెలకొంది. అలాగే ప్రస్తుతం కొందరు ఉద్యోగులు ఇతర మతాల్లోకి మారారని ఆరోపణలు రావడంతో విచారణకు ఆదేశించారు. అయితే ఇంటింటి తనిఖీల అంశం జూలై 22న జరిగే టీటీడీ పాలకమండలి సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను గుర్తించడానికి ఇంటింటి తనిఖీలు నిర్వహించాలని టీటీడీ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ , హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం , చట్టం ప్రకారం, టీటీడీలో హిందువులు మాత్రమే పనిచేయాలి. ఈ చట్టం దశాబ్దాలుగా ఉన్నప్పటికీ, కొంతమంది అన్య మతస్తులు టీటీడీలో ఉద్యోగాల్లో చేరారు. ఈ నేపథ్యంలో 2018లో టీటీడీ నిర్వహించిన విజిలెన్స్ విచారణలో దాదాపు 44 మంది అన్య మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నారని తేలింది. టీటీడీ యాజమాన్యం 44 మంది హిందూయేతరులకు నోటీసులు జారీ చేయడంతో, వారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయం ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉంది.

అయితే టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీ నూతన పాలకమండలి ఏర్పాటైంది. టీటీడీ కొత్త బోర్డు.. టీటీడీలోని హిందూయేతర ఉద్యోగులను గుర్తించి తొలగించాలని గత సంవత్సరం ఒక తీర్మానం చేసింది. అనంతరం విజిలెన్స్ విచారణ నిర్వహించగా, 29 మంది హిందూయేతరులు ఇంకా పేరోల్స్‌లో ఉన్నారని, వారిలో 15 మంది గత ఆరు



సంవత్సరాలలో పదవీ విరమణ చేశారని తేలింది. ఈ నేపథ్యంలో హిందూయేతర ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ప్యాకేజీని అందించింది, అయితే వారు ఆ ఆఫర్‌ను అంగీకరించలేదు. తాము చట్టపరంగా కేసును కొనసాగిస్తామని యాజమాన్యానికి తెలియజేశారు.

ఇటీవల, ఒక సహాయ కార్యనిర్వాహక అధికారి స్థాయి ఆఫీసర్ వేరే మత విశ్వాసాన్ని అనుసరిస్తున్నట్లు తేలడంతో టీటీడీ అతన్ని సస్పెండ్ చేసింది. ఆ తర్వాత మరొక కార్యనిర్వాహక ఇంజనీర్ స్థాయి అధికారి కూడా వేరే మతాన్ని అనుసరిస్తున్నట్లు గుర్తించడంతో అతన్ని కూడా సస్పెండ్ చేశారు. మరోవైపు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇటీవల తిరుమల సందర్శించారు. ఈ సందర్భంగా టీటీడీలో 1,000 మంది అన్యమతస్తులు పనిచేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పందించారు. టీటీడీలో పనిచేస్తున్న హిందూయేతరులందరినీ గుర్తించడానికి విచారణ జరుగుతోందని చెప్పారు. మరోవైపు విజిలెన్స్ విచారణలో భాగంగా ఇంటింటి తనిఖీలు నిర్వహించే ఆలోచనను టీటీడీ చేస్తోందని.. టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుడు జి భాను ప్రకాష్ రెడ్డి వెల్లడించారు. “హిందూ పేర్లు కలిగిన చాలా మంది ఉద్యోగులు ఇతర మతాలలోకి మారారని మా దృష్టికి వచ్చింది, ఇది చట్టానికి , ఎండోమెంట్స్ చట్టానికి కూడా విరుద్ధం. వారి ఇళ్లను సందర్శించకుండా చేసే విజిలెన్స్ విచారణ అసంపూర్తిగా ఉంటుంది. అలాంటి వ్యక్తులు ఇతర విశ్వాసాలను ఆచరిస్తూ టీటీడీ నుంచి జీతాలు ఇతర ప్రయోజనాలను పొందడం దురదృష్టకరం” అని భానుప్రకాష్ రెడ్డి చెప్పుకొచ్చారు. మరోవైపు జూలై 22న టీటీడీ పాలకమండలి సమావేశం జరగనుంది. ప్రతిపాదిత ఇంటింటి సర్వేపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఆరోజే ఈ ప్రభుత్వ కార్యాలయ ప్రారంభోత్సవం!



ఆంధ్రప్రదేశ్: రాజధాని అమరావతిలో ఆగష్టు 15న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రాజధాని ప్రాంతంలోని రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో ఈ భవనం నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఇది నగర పాలనకు మరింత సులువుగా ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మాకు అప్పగించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలి శాశ్వత భవనం పనులు ముగింపు దశకు వచ్చాయి. తొలి భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.. ఈ మేరకు ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. అమరావతిలో సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని ఆగష్టు 15 నాటికి సిద్ధం చేయాలని ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం శాశ్వత భవనం ఆగష్టు 15న ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాయపూడిలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సీఆర్డీఏ శాశ్వత భవనం నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు తొలి శాశ్వత భవనం ప్రారంభోత్సవానికి ప్రభుత్వం వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే రాజధాని నగర పాలన మరింత సులువు అవుతుందని భావిస్తున్నారు.

ఈ సీఆర్డీఏ శాశ్వత భవనం పనులు అనుకున్న సమయానికి పూర్తిచేసే పనిలో ఉన్నారు. ఈ మేరకు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గతేడాది అక్టోబరు 19న ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పునర్నిర్మాణ పనులను ఇక్కడి నుంచే ప్రారంభించిన సంగతి తెలిసిందే. అప్పుడు చంద్రబాబు చేతుల మీదుగా ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ఆ పనులు ముగింపు దశకు వచ్చాయంటున్నారు.. ఆగస్టు 15కు ప్రారంభించాలని భావిస్తుండటంతో ఆ పనుల్ని మరింత వేగవంతం చేశారు అధికారులు.

ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయం కోసం ఈ భవనాన్ని దాదాపు 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యాలయం బిల్టప్ ఏరియా ఏకంగా 2.42 లక్షల చదరపు అడుగులు. ఈ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నారు.. దీని ద్వారా అమరావతి నగరంలోని ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం, వరదలు వంటి వాటిని రివ్యూ చేయొచ్చు. ఈ సీఆర్డీఏ శాశ్వత కార్యాలయ భవనం అందుబాటులోకి వస్తే.. ప్రస్తుతం విజయవాడలో ఉన్న సీఆర్డీఏ కార్యాలయాన్ని మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం మీద అమరావతిలో తొలి శాశ్వత భవనం ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి.

# విద్యార్థులకు పూర్తిగా ఉచితం.. రెండు పూటలా..

ఆంధ్రప్రదేశ్: పిల్లల్లో ఒత్తిడిని తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టింది. కోనసీమ జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ధ్యానం చేయిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రతిరోజు 10 నిమిషాల పాటు ధ్యానం చేయిస్తారు. ఈ కార్య క్రమం విజయవంతమైతే రాష్ట్రంలోని అన్ని పాఠశా లల్లో అమలు చేస్తారు.

ప్రస్తుత జీవితంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఒత్తిడికి గురవుతున్నారు. ప్రస్తుతం విద్యార్థులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు.. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. స్కూల్ విద్యార్థులకు ధ్యానం (మెడిటేషన్) కోసం ఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో ధ్యానం (మెడిటేషన్) చేయిస్తున్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.. దీని ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, వ్యక్తిత్వ వికాసంతో ఉన్నతంగా ఎదుగుతారని భావిస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఇక్కడ దీనిని ప్రారంభించారు.

మహారాష్ట్రకు చెందిన విపశ్యన మెడిటేషన్ సెంటర్ వాలంటీర్లు ఈ కార్యక్రమానికి సహాయం చేస్తున్నారు. మొదటి దశలో భాగంగా జిల్లాలోని 8 గురుకుల పాఠశాలల్లో దీన్ని అమలు చేయనున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 10 నిమిషాల పాటు దాదాపు 3,000 మంది విద్యార్థులు ఇలా ధ్యానం చేస్తారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విపశ్యన టీమ్ 30 మంది వచ్చి పాఠశాలల్లో ధ్యానం చేయిస్తున్నారు. విద్యార్థులకు మిత్ర (మైండ్ ఇన్ ట్రైనింగ్ ఫర్ రైట్ ఎవేర్‌నెస్) ధ్యాన ప్రక్రియల్ని.. ఆడియో సిస్టమ్ ద్వారా వచ్చే మెసేజ్ ఆధారంగా నేర్పిస్తున్నారు. అంతేకాదు ఆ స్కూళ్లలో రెండు రోజులు పాటూ ఉపాధ్యాయులకు కూడా అవగాహన కల్పిస్తున్నారు. వారి అభిప్రాయాలు కూడా తెలుసుకుంటున్నారు.

ముందుగా ఈ ధ్యానాన్ని గురుకులాల్లో మొదలుపెట్టారు.. ఆ తర్వాత రెండో దశలో ఉన్నత పాఠశాలల్లో సైతం అమలు చేయాలని భావిస్తున్నారు. ధ్యానం చేయడం మొదలు పెట్టిన రోజు నుంచి 45 రోజుల తర్వాత విద్యార్థుల్లో వచ్చిన మార్పులను గమనిస్తారు. ఈ మేరకు టీచర్లు, అధికారులు, విపశ్యన ప్రతినిధులు వేర్వేరుగా విద్యార్థుల్ని పరిశీలిస్తారు. గతంలో ఏజెన్సీ ప్రాంతమైన పాడేరులో కూడా ఈ ధ్యానానికి సంబంధించిన ప్రక్రియను అమలు చేయగా.. అక్కడ ఈ విధానం విజయవంతం కావడంతో విపశ్యన సంస్థ ఇప్పుడు ఏడాది పాటు ఉచితంగా శిక్షణ



ఇవ్వడానికి ముందుకొచ్చింది. అయితే హైదరాబాద్ నుంచి వచ్చిన వారికి వసతి, రవాణా సదుపాయం కల్పిస్తున్నారు.

2001 నుంచి మహారాష్ట్రలో విపశ్యన సంస్థ ధ్యాన శిక్షణ ఇస్తోంది. ఇప్పటివరకు 2.5 కోట్ల మంది విద్యార్థుతో పాటుగా లక్ష మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారట. ఇలా ధ్యానం ప్రాక్టీస్ చేసిన విద్యార్థులు ఒత్తిడిని జయించడంతో పాటుగా మానసికంగా ప్రశాంతంగా ఉంటున్నారు. మనసు, శరీరం యాక్టివ్‌గా ఉంటాయంటున్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు అవుతుందంటున్నారు. ఏపీ ప్రభుత్వం ధ్యానం, యోగా వంటి అంశాలపై ఫోకస్ పెడుతోంది. ఇటీవల విశాఖపట్నం వేదికగా యోగా డే వేడుకలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

# క్షిపణి తయారీ యూనిట్?..

ప్రకాశం: జిల్లా దొనకొండ సమీపంలో రక్షణ రంగ పరిశ్రమ ఏర్పాటు కానుందని తెలుస్తోంది. బృందం ఏపీఐఐసీ భూములను పరిశీలించింది. ఢిల్లీ, బెంగళూరుకు చెందిన ప్రతినిధులు 100 ఎకరాల భూమిని పరిశీలించారు. క్షిపణి తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. దొనకొండలోని బ్రిటిష్ కాలం నాటి విమానాశ్రయాన్ని కూడా బృందం సందర్శించింది.

ఆంధ్రప్రదేశ్‌కు మరో కీలకమైన పరిశ్రమ వచ్చే అవకాశం ఉంది. ప్రకాశం జిల్లాలోని దొనకొండ సమీపంలో ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఆదివారం బృందం ఏపీఐఐసీకి చెందిన భూములను పరిశీలించింది. రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటు కోసం భూమిని పరిశీలించడానికి ప్రతినిధులు వచ్చారని చెబుతున్నారు. ఢిల్లీ, బెంగళూరుకు చెందిన ప్రతినిధులు 100 ఎకరాల భూమి అవసరమని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే దొనకొండలోని బ్రిటిష్ కాలం నాటి విమానాశ్రయం భూముల్ని కూడా పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే నీరు సమృద్ధిగా ఉంటుందని.. రవాణా మార్గం కూడా అందుబాటులో ఉంటుందని అధికారులు బృందానికి వివరించారు. రక్షణ పరికరాల తయారీకి ఇక్కడ అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందన్నారు. ఆ భూముల వివరాలు, సరిహద్దులు వివరించారు.

అయితే దొనకొండ సమీపంలో క్షిపణి తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రతినిధుల బృందం దొనకొండలో పర్యటించినట్లు సమాచారం. ఆపరేషన్ సిందూర్ తరువాత బ్రహ్మోస్ క్షిపణుల తయారీని పెంచాలని కేంద్రం భావిస్తున్నందున ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దొనకొండలో ఉన్న బ్రిటిష్ కాలంనాటి విమానాశ్రయం గురించి కూడా బృందం ఆరా తీసింది. విమానాశ్రయం ఎంత పెద్దది, అప్పట్లో రన్‌వే ఎలా ఉండేది వంటి విషయాలను ఆరా తీశారు. అయితే దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది.

వాస్తవానికి రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి కొత్త రాజధాని ఏర్పాటుపై ప్రతిపాదనలు వచ్చిన సమయంలో.. ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతంలో రాజధానిని ఏర్పాటు చేస్తే బావుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే అప్పటి టీడీపీ ప్రభుత్వం అమరావతివైపు మొగ్గు చూపింది. దొనకొండను పరిశ్రమలకు హబ్‌గా తయారు చేస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ దిశగా అడుగులుపడుతున్నాయనే చర్చ జరుగుతోంది..



ప్రకాశం జిల్లాలోని దొనకొండ సమీపంలో ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ఆదివారం బృందం ఏపీఐఐసీకి చెందిన భూములను పరిశీలించింది. రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటు కోసం భూమిని పరిశీలించడానికి ప్రతినిధులు వచ్చారని చెబుతున్నారు. ఢిల్లీ, బెంగళూరుకు చెందిన ప్రతినిధులు 100 ఎకరాల భూమి అవసరమని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే దొనకొండలోని బ్రిటిష్ కాలం నాటి విమానాశ్రయం భూముల్ని కూడా పరిశీలించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే నీరు సమృద్ధిగా ఉంటుందని.. రవాణా మార్గం కూడా అందుబాటులో ఉంటుందని అధికారులు బృందానికి వివరించారు.

త్వరలోనే మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే దొనకొండకు సమీపంలోని కనిగిరి దగ్గర రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన కూడా ఏర్పాటు చేశారు.



రైలు ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రయాణికుల సౌకర్యం, డిమాండ్ నేపథ్యంలో విజయవాడ – లింగంపల్లి– విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు.


# ఆ రైలుకు అదనపు బోగీలు..

విజయవాడ లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఒక ఎకానమీ కోచ్.. అలాగే లింగంపల్లి విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు మరో ఎకానమీ కోచ్ ఏర్పాటు చేయనున్నారు. జూలై 26, 27 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. రైలు ప్రయాణికులకు శుభవార్త. విజయవాడ – లింగంపల్లి – విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు బోగీలు ఏర్పాటు చేయనున్నారు ఈ విషయాన్ని విజయవాడ రైల్వే డివిజన్ కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయా ణికుల సౌకర్యం కోసం, అలాగే ప్రయాణికుల నుంచి పెరు గుతున్న డిమాండ్‌ను అనుసరించి రైలు నంబర్ 12795/ 96 విజయవాడ – లింగంపల్లి – విజయవాడ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌కు శాశ్వతంగా అదనపు కోచ్‌లు పెంచినట్లు విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయం వెల్లడించింది. అదనపు బోగీలు ఏర్పాటు ద్వారా మరిన్ని సీట్లు, సౌకర్యవంతమైన, సుఖవంతమైన ప్రయాణానికి వీలు కలుగుతుందని తెలిపింది.

# ముద్రగడ పద్మనాభాన్ని హైదరాబాద్‌కు తరలించారు..

ఆంధ్రప్రదేశ్: మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ముద్రగడ పద్మనాభరెడ్డిని కాకినాడ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. ముందుగా ముద్రగడను.. కుటుంబసభ్యులు ఆయన కోరికపై కిర్లంపూడికి అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. ముద్రగడ వెంట పిఠాపురం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ వంగా గీత కూడా కిర్లంపూడి వెళ్లారు. అనంతరం అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ముద్రగడ పద్మనాభం వెంట ఆయన కుమారుడు గిరిబాబు, ఇతర కుటుంబసభ్యుల ఉన్నారు. ఆయన్ను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించనున్నారు. ముద్రగడ ఆరోగ్యం నిలకడగానే ఉందని.. కాకపోతే వైఎస్ జగన్ సూచనతో.. ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు చెబుతున్నారు.

ముద్రగడ పద్మనాభం రెండు రోజుల క్రితం అస్వస్థతకు గురికావడంతో వెంటనే కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే శనివారం రాత్రి ముద్రగడ మరోసారి అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్ తరలించాలని భావించారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి హైదరాబాద్ వరకు ప్రయాణం చేసేందుకు అనుకూలంగా లేదనడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఈ విషయం తెలియడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముద్రగడ కుమారుడు గిరిబాబును ఫోన్‌లో పరామర్శించారు. ఒకవేళ అత్యవసరమైతే ఎయిర్ లిఫ్ట్ చేసి హైదరాబాద్ తరలించాలని సూచించారు. అయితే ముద్రగడ కాస్త కోలుకున్నారని చెప్పడంతో ట్రీట్మెంట్ కొనసాగించారు. అయితే ఇవాళ ఆయన్ను హైదరాబాద్‌కు తరలించారు. ముద్రగడ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ముద్రగడ కుమారులు బాలు, గిరిబాబులు ధన్యవాదాలు తెలిపారు. ముద్రగడ ఆరోగ్యం నిలకడగానే ఉందని.. అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైఎస్ జగన్ సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు మద్రగడ ఆరోగ్యంపై ఆయన కుమార్తె క్రాంతి ఆందోళన వ్యక్తం చేశారు. తన తండ్రికి రహస్యంగా ఎందుకు వైద్యం అందిస్తున్నారని ప్రశ్నించారు. ఆమె ఆదివారం ముద్రగడను చూసేందుకు కాకినాడలోని ఆస్పత్రికి వచ్చారు. ఆమె లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో అక్కడి సిబ్బందిపై మండిపడ్డారు. తన సోదరుడు గిరి ఆస్పత్రిలో తండ్రిని పరామర్శించకుండా అడ్డుకున్నారని.. నర్సులు ఎందుకు తలుపులు వేశారని ప్రశ్నించారు. అయితే ఆ తర్వాత ఆమె తండ్రిని చూసేందుకు అనుమతించడంతో వెళ్లారు. తన తండ్రి తన చేయి పట్టుకుని మాట్లాడేందుకు ప్రయత్నించారన్నారు. తన



తండ్రిని వైద్యం పేరుతో మూడు ఆస్పత్రులు తిప్పారని.. ఆయన విషయంలో అంత రహస్యం ఎందుకో చెప్పాలన్నారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితిపై అభిమానులకు కూడా వివరాలు చెప్పడం లేదన్నారు క్రాంతి. పద్మనాభం క్యాన్సర్‌తో బాధపడుతున్నారని.. అలాంటప్పుడు ఆయనకు ఆస్పత్రిలో డయాలసిస్ జరుగుతోందని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.



# చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఏఐ బోధన!

ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత బోధనను ప్రవేశపెట్టనుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో ‘పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్’ విధానంలో డిజిటల్ విద్యను అందించనున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, వారి అవసరాలకు తగ్గట్టుగా పాఠాలు బోధించనున్నారు. ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే మరిన్ని పాఠశాలలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాలనావ్యవహారాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఇప్పుడు చదువులో వెనుకబడిన విద్యార్థుల విషయంలోనూ ఏఐ వాడకంపై ఫోకస్ పెట్టింది. దోమల నియంత్రణకు కూడా ఏఐ వినియోగించాలని ఆలోచనలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని ఆలోచనలు చేస్తోంది. చదువులో వెనుకబడిన పిల్లలకు డిజిటల్ విధానంలో బోధించే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ విధానంలో భాగంగా డిజిటల్ విద్యాబోధన ద్వారా విద్యార్థులు ఇష్టపడే విధానంలోనే పాఠాలు అర్థమయ్యేలా చెప్తే మెరుగైన ఫలితాలు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఇంగ్లీష్, గణితం, తెలుగు సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు డిజిటల్ విధానంలో చదువు చెప్పనున్నారు. ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో ఈ విధానం అమలు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలోని ఎనిమిది పాఠశాలలను ఇందుకోసం ఎంపిక చేశారు. గతేడాది రెడ్డిగూడెం, గంపలగూడెం, ఎ.కొండూరుకేజీబీవీల్లో ఈ విధానం అమలు చేశారు. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ విధానంలో భాగంగా ఎంపిక చేసిన ఒక్కొక్క పాఠశాలకు ట్యాబ్‌లు అందజేశారు. అలాగే పవర్ ఛార్జింగ్ ల్యాబ్ ఏర్పాటు కోసం స్కూళ్లకు రూ.22,500 చొప్పున నిధులు కేటాయించారు.

మరోవైపు విద్యార్థుల సబ్జెక్టులలోని పాఠ్యాంశాలను తొలుత ఈ ట్యాబ్‌ల్లో నిక్షిప్తం చేస్తారు. డేటా అనాలిసిస్, ఏఐ ద్వారా ఈ ట్యాబ్‌లు పనిచేస్తాయి. స్కూళ్లల్లోని పవర్ ఛార్జింగ్ ల్యాబ్‌లోకి వెళ్లి ట్యాబ్ ఓపెన్ చేయగానే వీడియోలో పాఠం వస్తుంది. ఆ తర్వాత కొన్ని ప్రశ్నలు వస్తాయి. పాఠం విని, ఆ తర్వాత వచ్చే ప్రశ్నలలో ఎన్నింటికి సరైన సమాధానాలు చెప్తారో తెలుసుకుని.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేస్తుంది. అలాగే తప్పులను కూడా తెలియజేస్తుంది.

విద్యార్థులు చెప్పే జవాబుల ఆధారంగా తర్వాతి పాఠాలు వస్తాయని అధికారులు చెప్తున్నారు. మొత్తంగా విద్యార్థులకు ఇష్టమైన పద్ధతిలోనే పాఠాలు బోధించి మెరుగైన ఫలితాలు సాధించాలనేది ప్రభుత్వం ఆలోచన. పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి.. వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని పాఠశాలలకు విస్తరించనున్నారు.

# తల్లికి వందనం డబ్బులు ఎందుకు రాలేదో చెప్పిన ప్రభుత్వం..

ఆంధ్రప్రదేశ్: విద్యుత్ మీటర్ల అనుసంధానంలో తప్పులు జరిగాయని, దీని కారణంగా కాకినాడ జిల్లాకు చెందిన గంగాభవాని అనే మహిళకు ‘తల్లికి వందనం’ పథకం నిధులు అందలేదు. ఆమె పేరు మీద 40 విద్యుత్ మీటర్లు ఉన్నట్లు చూపించడంతో ఈ సమస్య తలెత్తింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం, విచారణ జరిపి బాధ్యులైన ఉద్యోగులను సస్పెండ్ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాటును సరిదిద్దినట్లు ప్రభుత్వం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ మీటర్లు ఆధార్ నంబర్‌తో అనుసంధాన ప్రక్రియలో లోపాలు జరిగాయి. ఈ క్రమంలో ఆ కుటుంబాల్లో పిల్లలకు అర్హత ఉన్నా ‘తల్లికి వందనం’ పథకం నిధులు జమకాలేదు. కొందరి పేర్ల మీద ఏకంగా పదుల సంఖ్యలో విద్యుత్ మీటర్లు ఉన్నాయంటూ స్టేటస్ కనిపించింది. ఈ క్రమంలో తల్లికి వందనం పథకానికి అనర్హులయ్యారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా సామర్లకోటలోని అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న కటకం నాగసత్య గంగాభవానికి రెండు, మూడు తరగతులు చదువుతున్న ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారి పేరుతో తల్లికి వందనం పథకం కోసం దరఖాస్తు చేయగా.. 40 విద్యుత్ మీటర్లు ఉన్నాయని అర్హతలేదని అధికారులు చెప్పారు. అద్దె ఇంట్లో ఉంటున్న తనకు 40 విద్యుత్ మీటర్లు ఎలా ఉంటాయని గంగా భవాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా సామర్లకోట నాగసత్య ఇద్దరు పిల్లలకు తల్లికి వందనం జమకాకపోవడంపై వైస్సార్‌సీపీ ఓ న్యూస్ పేపర్ కటింగ్‌తో సహా స్పందించింది.. ‘కూటమి ప్రభుత్వంలో ఎక్కడలేని వింతలు ప్రత్యక్షం. కాకినాడలో అద్దె ఇంట్లో ఉన్న మహిళ పేరుతో 40 విద్యుత్ మీటర్లు. దీన్ని బూచిగా చూపిస్తూ తల్లికి వందనం ఎగవేత.. ఇదేనా చంద్రబాబు నాయుడు గారు మంచి ప్రభుత్వం? అంటూ ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. అయితే ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది.

‘గత ప్రభుత్వ హయాంలో 2023లో జరిగిన తప్పు కారణంగా ఒకే మహిళ ఆధార్ కు 40 విద్యుత్ మీటర్లు అనుసంధానించబడ్డాయి. పైగా ఆమె అద్దె ఇంట్లో ఉంటున్నారు. నాటి తప్పిదం కారణంగా ఆమె ప్రస్తుత ప్రభుత్వంలో ‘తల్లికి వందనం’ పథకానికి అర్హత కోల్పోయారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో అద్దె ఇంట్లో ఉంటున్న కటకం నాగ సత్య గంగాభవాని గారి పేరు మీద 2023 సెప్టెంబర్ 15 వ తేదీ నుంచి వరుసగా 40 విద్యుత్ మీటర్లు ఇచ్చారు. ఇటీవల ఆమె తన ఇద్దరు పిల్లలకు ‘తల్లికి వందనం’ పథకం కోసం దరఖాస్తు చేసుకోగా విషయం బయటపడింది. అన్ని విద్యుత్ మీటర్లు ఆమె పేరున ఉండటంతో తల్లికి వందనం పథకానికి అర్హత కోల్పోయారు’ అని తెలిపారు.

# నా సినిమాలకి పెద్దగా బిజినెస్ జరగదు..



'హరిహర వీరమల్లు' ప్రెస్‌మీట్‌లో ఏఎం రత్నం గురించి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి గురయ్యారు. ఏఎం రత్నం లాంటి నిర్మాతల్ని కాపాడుకోవాలని.. ఆయన చేసిన సేవలకు గాను ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవికి ప్రతిపాదించానని తెలిపారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ని చూస్తుంటే తనకు సిగ్గేస్తోందని.. ఆ అమ్మాయి ఒంటరిగా ప్రమోషన్లు చేస్తూ సినిమా కోసం ఎంతో కష్టపడుతోందన్నారు. ఇంత మంచి సినిమాని అనాథలా వదిలేయకూడదన్న భావనతోనే తాను కూడా మీడియా ముందుకొచ్చానన్నారు.

చిన్న మేకప్ మెన్ స్థాయి నుంచి స్టార్ హీరోలతో సినిమాలు నిర్మించే స్థాయికి ఎదిగిన ఏఎం రత్నం లాంటి నిర్మాతలు ఇండస్ట్రీకి చాలా అవసరమని.. అలాంటి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ' హరిహర వీరమల్లు ' సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపించారు. అంతేకాదు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవికి ఆయన్ని ప్రతిపాదించినట్లు చెప్పారు.

'సినీ ఇండస్ట్రీలో నిర్మాతలు కనుమరుగవుతున్న ఇలాంటి తరుణంలో ఏఎం రత్నం లాంటి నిర్మాత కోసం మీడియా ముందుకు రావాలనిపించింది. రాష్ట్రాన్ని గాలికొదిలేసి సినిమాలు చేసుకుంటున్నాడని ప్రత్యర్థులు నన్ను తిడుతున్నా పట్టించుకోకుండా ఆయన కోసం ఇక్కడికి వచ్చాను. ఎందుకంటే సినిమా నాకు అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణంతో సమానం. నేను దేశవ్యాప్తంగా చాలామందికి తెలుసేమో గానీ చాలామంది హీరోలతో పోల్చుకుంటే నేను చాలా తక్కువ. నా మార్కెట్ కూడా తక్కువే. వాళ్లకి జరిగినట్లుగా నా సినిమాలకి బిజినెస్ జరగదు. వాళ్లకి వచ్చినట్లుగా నాకు కలెక్షన్లు రావు. నేను ఎప్పుడూ సమాజం మీద, పాలిటిక్స్ మీద ఫోకస్ పెట్టాను గానీ.. సినిమాల మీద పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. సినిమా ఇండస్ట్రీలో నాలాంటి హీరోలు ఎంతోమంది ఉన్నారు. వాళ్లలో నేను ఒక్కడి అంతే. సంవత్సరంలో నా సినిమా ఒక్క గురువారమో, శుక్రవారమో రిలీజ్ అవుతుంది. ఇది అందరి పరిశ్రమ.. అందరూ రావాలి అని కోరుకునేవాడిని. అందుకే రత్నం లాంటి నిర్మాతని కాపాడుకోవాలనుకుని ఈ సినిమాని నా భుజాల మీదికి తీసుకున్నా'

'హరిహర వీరమల్లు' కోసం యూనిట్ అంతా కొద్దిరోజులుగా నిద్ర మానుకుని మరీ కష్టపడుతున్నారు. హీరోయిన్ నిధి అగర్వాల్‌ని చూస్తే నాకు బాధతో పాటు సిగ్గనిపించింది. తన కెరీర్ చూసుకోవాల్సిన అమ్మాయి పాపం ఈ సినిమా ప్రమోషన్ల కోసం ఎంతో కష్టపడుతోంది. అందుకే ఈ సినిమా కోసం నేను కూడా ఉన్నానని చెప్పడానికే ఈరోజు బయటికి వచ్చా. కోట్లాది మంది ప్రజలకు అండగా ఉండేవాడిని, దేశంలోని సమస్యలపై స్పందించేవాడిని.. అలాంటిది నా సినిమాని అలా ఎలా వదిలేస్తాను. ఈ సినిమాని అనాథలా వదిలేయలేదు.. నేనున్నా అని చెప్పడానికి ఇక్కడికి వచ్చా'

' ఒక మేకప్‌మెన్ స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ఈరోజు అగ్ర నిర్మాతగా ఎదిగిన ఏఎం రత్నం గారు అందరికీ ఆదర్శం. ఆయన ఎంత ఎదిగినా మౌనంగానే ఉంటారు. ఆ మౌనం ఒక్కోసారి నన్ను అసహనానికి గురిచేస్తుంటుంది. ముఖ్యంగా 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం ఆయన పడిన కష్టం చూసి నేను చలించిపోయాను. మళ్లీ ఆయనతో మళ్లీ సినిమాలు చేస్తానో లేదో గానీ ఆయన చేసిన సేవలకు గాను ఒక్కటి మాత్రం చేయాలని నిర్ణయించుకున్నా. ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కి ఛైర్మన్‌గా ఏఎం రత్నం గారిని ప్రతిపాదించాను. ఆయన నా సినిమా నిర్మాతని కాదు.. చాలామంది హీరోలతో సినిమాలు తీశారు. సినిమాల కోసం ఆయన పడే కష్టాన్ని చూసి ఆ పదవికి అర్హుడని అనిపించింది. అయితే అది జరుగుతుందో లేదో చెప్పలేను. ఎందుకంటే అన్నీ పనులు నా చేతిలో ఉండవు. సినీ ఇండస్ట్రీకి సంబంధించి టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ లాంటి పదాలు వాడటం నాకు ఇష్టం లేదు. హాలీవుడ్ నుంచి ఇలాంటి పదాలు కాదు.. వాళ్లకున్న ప్రొఫెషనలిజం, కమిట్‌మెంట్ నేర్చుకోవాలి, ప్రొడక్షన్ డిజైనింగ్ ఎబిలిటినీ తీసుకురాగలగాలి' అన్నారు పవన్ కళ్యాణ్.

# ఈడీ నోటీసులు

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ వేగవంతం చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ముమ్మరం చేసింది. బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేసిన పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొనబడిన విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, మంచులక్ష్మికి నోటీసులు ఇచ్చింది. ఈ వ్యవహారంలో విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో రానా దగ్గుబాటిని జూలై 23న, ప్రకాష్ రాజ్ ని జూలై 30న ఈడీ అధికారులు విచారించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. విజయ్ దేవరకొండ ఆగస్టు 6న, మంచు లక్ష్మి ఆగస్టు 13న విచారణకు హాజరవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్స్ కు సంబంధించి సినీ ప్రముఖులను ఈడీ విచారించనుంది.





# హాలీవుడ్ హీరోలా చరణ్..

రామ్‌చరణ్ తన తాజా చిత్రం 'పెద్ది' కోసం బాడీ లాంగ్వేజ్, ఫిజిక్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా ట్రైనింగ్ సమయంలో తీసిన ఫోటోను చెర్రీ షేర్ చేస్తూ, %Changeover for @peddi-movie begins%!! అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్‌తో చరణ్ లుక్‌ను చూసిన ఫ్యాన్స్ తెగ పొగడ్తలతో రెచ్చిపోతున్నారు. "మాకు కావాల్సింది ఇదే", "ఊర మాస్ లుక్", "బాక్సాఫీస్ బద్దలవుతుంది" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. చెర్రీ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ సినిమా విడుదల కానుంది.

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం ' పెద్ది ' మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. పీరియాడికల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సుకుమార్ శిష్యుడు సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'గేమ్ ఛేంజర్' లాంటి డిజాస్టర్ తర్వాత చరణ్ నటిస్తోన్న చిత్రం కావడంతో మెగా ఫ్యాన్స్ దీనిపై చాలా ఆశలే పెట్టుకున్నారు. ఇందులో చెర్రీ రగ్గడ్ లుక్‌లో పక్కా మాస్ అవతార్‌లో కనిపిస్తుండటం ఆకట్టుకుంటోంది. ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌లో సినిమాలో అంచనాల్ని భారీగా పెంచేశాయి. ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో చెర్రీ కొట్టే ఐకానిక్ షాట్ తెగ వైరల్ అయింది. ఇప్పటికే పలు షెడ్యూళ్లు షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం శరవేగంగా తెరకెక్కుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ తెరకెక్కించినట్లు టాక్. దీనికోసం చరణ్ డూప్ లేకుండా నటించాడని ప్రచారం జరిగింది. ఈ సీన్ సినిమాకే హైలెట్‌గా ఉండేలా బుచ్చిబాబు ప్లాన్ చేశాడట. ఇలా 'పెద్ది' గురించి వచ్చే ప్రతి అప్‌డేట్ ఫ్యాన్స్‌ని ఖుషీ చేస్తోంది.

ఆ ఫిక్‌లో చెర్రీ గుబురు గడ్డం, రఫ్ హెయిర్‌స్టైల్, సిక్స్ ప్యాక్ బాడీతో హాలీవుడ్ హీరోలా కనిపిస్తున్నారు. ఈ ఫోటో చూసిన మెగా ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతు న్నారు. మాకు కావాల్సింది ఇది కదా అన్నా అంటూ కామెంట్లతో రెచ్చిపోతున్నారు. బాక్సాఫీస్ బద్దలంతే, ఊర మాస్ లుక్.. అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి చరణ్ షేర్ చేసిన ఈ ఫోటో సినిమాపై అంచనాలను ఇంకా పెంచేసింది. ఈ సినిమా రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది.

### పెద్ది ఫస్ట్ షాట్.. అదిరిన రామ్ చరణ్ యాస

'పెద్ది' తర్వాత పవన్ కళ్యాణ్ సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటించనున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'రంగస్థలం' ఎంత పెద్ద హిట్టు అయిందో తెలిసిందే. దీంతో తాజా చిత్రం ఇంకా సెట్స్ మీదికి వెళ్లకుండానే అంచనాలు పెరిగిపోయాయి. ఈ రెండు చిత్రాల తర్వాత చరణ్ వరుస ప్రాజెక్టులు లైన్లో పెట్టే పనిలో ఉన్నారట. అందుకే అనేక కథలు వింటున్నారని, నచ్చిన వాటిని మార్క్ చేసుకుని మళ్లీ కలుద్దామని దర్శకులకు చెబుతున్నారట. ఆయన స్పీడ్ చూస్తుంటే 'పెద్ది' రిలీజ్ టైమ్‌కి కనీసం అరడజన సినిమాలైనా లైన్లో పెట్టేలా ఉన్నారని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. సినిమాల విషయంలో చెర్రీ స్పీడ్ పెంచాడని తెలియడంతో ఆయన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఇకపై తమ హీరో నుంచి ఏడాదికి కనీసం రెండు సినిమాలైనా వస్తాయని అంటున్నారు.

# వీరమల్లుకు పోటీగా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, అదే సమయంలో హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన 'మహావతార్: నరసింహ' అనే యానిమేషన్ చిత్రం కూడా జూలై 25న విడుదల కానుంది. ఓటీటీలో 'సర్జమీన్', 'మండల మర్డర్స్' సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి.

పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే టాలీవుడ్ లో సందడి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ట్రేడ్ వర్గాల్లో అంచనాలు, థియేటర్ల దగ్గర ఫ్యాన్స్ చేసే హంగామా మామూలుగా ఉండదు. రెండేళ్ల తర్వాత ఆయన్నుంచి రాబోతున్న సినిమా 'హరి హర వీరమల్లు'. దాదాపు ఐదున్నరేళ్లుగా వార్తల్లో ఉన్న ఈ చిత్రం.. ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అభిమానుల ఎదురు చూపులకు తెర దించుతూ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇదొక ఫిక్షనల్ హిస్టారికల్ యాక్షన్ మూవీ. తెలుగుతో పాటుగా హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేశారు.

### ఐదేళ్లకు వీరమల్లు విడుదల..

'హరి హర వీరమల్లు' సినిమాకి జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏఎం రత్నం భారీ బడ్జెట్ తో నిర్మించారు. ఇందులో పవన్ కళ్యాణ్ కు జోడీగా నిధి అగర్వాల్ నటించారు. బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి, నాజర్, సత్యరాజ్, రఘుబాబు, వెన్నెల కిషోర్, కబీర్ సింగ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ నిర్వహించారు. ధర్మ పరిరక్షణ కోసం పోరాడే ఓ యోధుడి కథను ఈ సినిమాలో చూపించనున్నారు.



ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. గతంలో పవన్ కళ్యాణ్ సినిమా వస్తుందంటే ఒక వారం ముందు, రెండు వారాల తర్వాత మరో సినిమాని రిలీజ్ చేయడానికి ఎవరూ సాహసించేవారు కాదు. కానీ ఇప్పుడు 'హరి హర వీరమల్లు' సినిమాతో పాటుగా మరో చిత్రం థియేటర్లలోకి వస్తోంది. హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించిన 'మహావతార్: నరసింహ' అనే యానిమేషన్ మూవీ రిలీజుకు రెడీ అయింది. ఈ చిత్రం జులై 25న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. 2డీ, 3డీ వెర్షనలో ఈ మూవీ అలరించనుంది.

### నాలుగేళ్ల కష్టం..

మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా 'మహావతార్: నరసింహ' చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రహ్లాదుడి చరిత్ర.. మహా విష్ణువుకు, రాక్షస రాజు హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఈ సినిమాలో చూపించనున్నారు. నాలుగేళ్లపాటు కష్టపడి ఈ సినిమాని రూపొందినట్లు మేకర్స్ చెబుతున్నారు. దీనికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. 'కాంతార', 'కేజీయఫ్', 'సలార్' వంటి చిత్రాలతో హొంబలే ఫిల్మ్స్ తెలుగులోనూ మంచి విజయాలను అందుకుంది. ఇటీవల కాలంలో పురాణగాథలకు మంచి ఆదరణ దక్కుతోంది కాబట్టి, ' మహావతార్ నరసింహ ' మూవీ సక్సెస్ సాధిస్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ ఆకట్టుకుంది. థియేటర్లలో ఈ వారం రెండు సినిమాలే రిలీజ్ అవుతుండగా.. మూవీ లవర్స్ కోసం ఓటీటీలో మరికొన్ని కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు రెడీ అవుతున్నాయి. 'సలార్' ఫేమ్ పృథ్వీరాజ్ సుకుమారన్, కాజోల్, సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ ప్రధాన పాత్రల్లో నటించిన 'సర్జమీన్' అనే చిత్రం జులై 25న జియో హాట్‌స్టార్ వేదికగా విడుదల కానుంది. అలానే బాలీవుడ్ బ్యూటీ వాణీ కపూర్ కీలక పాత్రలో నటించిన 'మండల మర్డర్స్' అనే క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ అదే రోజున నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.

# 3 ఏళ్ల హార్డ్ వర్క్.. 250 రోజులు షూటింగ్..

కన్నడ హీరో రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కాంతార: చాప్టర్-1'. 2022లో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలిచిన 'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్ ఇది. హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. తాజాగా షూటింగ్ కంప్లీట్ అయిందనే విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం మేకింగ్ వీడియోని రిలీజ్ చేశారు. కాంతార వరల్డ్ ను ఎలా క్రియేట్ చేశారనేది ఈ వీడియోలో చూపించారు. మూడేళ్లు కష్టపడి, 250 రోజులు షూటింగ్ చేసి ఈ సినిమాని రూపొందించినట్లు తెలిపారు. ఇది కేవలం ఒక సినిమా కాదని, ఇదొక పవర్ అని పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి క్లారిటీ ఇచ్చారు.



# నేనూ మీ సినిమాని.. 'ఇక బతకలేను చావే శరణ్యం'

నేనూ మీ సినిమాని.. బాధాతప్త హృదయంతో కొనఊపిరితో రాస్తున్న లేఖ ఇది. చిమ్మ చీకటిలో బొమ్మనై అలరించిన నాకు ఇప్పుడు ఆ చీకటంటే భయం కలుగుతుంది. ఆ శబ్దాలు వింటుంటే వణుకొస్తుంది. లైట్లన్నీ ఆర్పేస్తేనే కానీ.. బొమ్మపడేది కాదు. కానీ ఇప్పుడు ఆ లైట్లు ఆర్పేస్తుంటే నాకు గుండె ఆగినంత పని అవుతుంది. అప్పుడు లేని భయం ఇప్పుడే ఎందుకు అంటే.. ఎదురుగా మీరెవరూ కనిపించడం లేదు. మీ మాట వినిపించడం లేదు. మీ కేరింతలు నా దరి చేరకుండా.. నన్ను ఒంటరిని చేశారు. కళామ్మతల్లి ముద్దుబిడ్డగా రాజ్యమేలిన నేను బిక్కు బిక్కుమంటూ అలరించలేని 'బొమ్మ'గా మిగిలిపోతున్నాను.

నన్ను చూసి మీరు పొందే భావోద్వేగాలు.. రాగ ద్వేషాలుగా మారడాన్ని నేను తట్టుకోలేకపోతున్నాను. పాప్ కార్న్ రేట్లు, టికెట్ ధరలంటూ వెలివేయడాన్ని భరించలేకపోతున్నాను. ఎలా బతికాను.. నన్ను ఎలా బతికించారు. నేను పొందుకున్న వైభవం ఏంటీ.. వైభోగం ఏంటీ.. ఇప్పుడిలా జీవచ్ఛవంలా బతకాల్సిన దుస్థితి ఏంటి? తలుచుకుంటేనే గుండె చెరువౌతోంది. కన్నీళ్లతో గుండె బరువెక్కుతోంది. నన్ను చూసి మీరు కొట్టే చప్పట్లు.. వేసే విజిల్స్ నాకు ఊపిరి పోసేవి. మిమ్మల్ని ఉద్రూతలూగించేట్టు చేసేవి. ఇప్పుడంతా మౌనం. థియేటర్స్ అన్నీ శూన్యం. గుడికైనా వెళ్లని వాళ్లుంటారేమో.. బడి మెట్లు తొక్కని వాళ్లుంటారేమో.. థియేటర్స్‌లో అడుగుపెట్టని వాడుండని పొంగిపోయాను. విజయోత్సవ సందడులతో విర్రవీగాను. తండోప తండాలుగా వస్తున్న మిమ్మల్ని చూసి పులకరించిపోయాను. కానీ ఇప్పుడు చూసేవాడే కరువయ్యాడు.

మీకు గుర్తుందా?? ఒకప్పుడు నాకు వందరోజుల ఫంక్షన్‌లు చేసేవారు. పాతిక, యాభై, వంద, నూటయాభై, రెండొందలు, ఏడాది ఇలా ఏళ్లకి ఏళ్లు నాకు ఫంక్షన్లు చేసేవారు. విజయోత్సవాలు నిర్వహించేవారు. థియేటర్స్ దగ్గరే విందు భోజనాలు ఏర్పాటు చేసేవారు. తొమ్మిదినెలలు బిడ్డని కడుపునమోసిన ముత్తైదువుని అలంకరించినట్టుగా నాకు అలంకరణ చేసేవారు. దేదీప్యమానంగా సింగారించేవారు. కానీ ఇప్పుడు నా పరిస్థితి చూస్తే నాపై నాకే జాలేస్తుంది.ముత్తైదువు లాంటి నన్ను ముండమోపిని చేసి చీకటి గదికి పరిమితం చేశారు. ఊపిరాడటం లేదు ప్రేక్షకా.. ఊపిరాడటం లేదు.

అసలు నేను లేకుండా పండుగ అయ్యేదా? నేను లేకుండా పెళ్లి జరిగేదా? కాపురానికి వచ్చిన కొత్తఅల్లుడు నా గడప తొక్కకుండా కాపురం మొదలెట్టేవాడా? ఆఖరుకి చావులప్పుడు కూడా నా సినిమా పడాల్సిందే. తెరకట్టి మరీ సినిమా వేసి.. చనిపోయిన బాధని కూడా నాతోనే పంచుకునేవారే.. నన్ను చూస్తూ ఆ బాధను మర్చిపోయేవారే.. అలాంటిది ఇప్పుడు నన్ను బతికున్న శవాన్నిచేశారు.

ఎన్నిరోజులౌతుంది థియేటర్ దగ్గర హౌస్ ఫుల్ బోర్డ్ చూసి.. ఎన్ని రోజులౌతుంది 50, 100 రోజుల పోస్టర్లు చూసి.. ఎన్ని రోజులౌతుంది టికెట్స్ కౌంటర్ల దగ్గర క్యూ లైన్‌లు చూసి.. నాకోసం చొక్కాలు చింపుకున్న సినిమా ప్రేక్షకుడు ఏమయ్యాడు? నాకోసం కటౌట్లు కట్టిన సినిమా అభిమాని ఏమయ్యాడు.. నాకోసం థియేటర్స్‌లో విజిల్స్ కొట్టి పేపర్లు ఎగరేసిన సినిమా పిచ్చోడేమయ్యాడు. వందల వేల మంది ప్రేక్షకుల కరతాల ధ్వనులతో నా బొమ్మ పడుతుంటే ఇది కదా సినిమా పండుగంటే అని పరవశించిపోయిన నాకు ఈ కమ్ముకున్న చీకట్లను చూసి.. మూతపడిన థియేటర్స్ తలుపుల్ని చూస్తుంటే ఊపిరాడటం లేదు ప్రేక్షకా.. ఊపిరాడటం లేదు. థియేటర్‌లోని ఆ గబ్బిలాల అరుపులు అప్పట్లో నాకు సంగీత వాయిద్యాలుగా.. స్తోత్ర సంకీర్తనగా అనిపించేవి. కానీ ఇప్పుడు ఆ అరుపు వినిపిస్తుంటే భయంతో ప్రాణం పోతుంది. ఓటీటీ పేరు చెప్పి నన్ను నాలుగు గదులకే పరిమతం చేసి ఊపిరాడకుండా చేశారు. స్వేచ్ఛావాయువులు అందక చస్తూ బతుకుతున్నా. ఎలా ఉన్నావ్ అని పలకరించేవాడే లేడు. థియేటర్ దగ్గర సైకిల్ స్టాండ్ బాబాయ్ కనిపించడం లేదు.. బజ్జీలమ్మే పెద్దమ్మా పలకరించడం మానేసింది. ప్రొజెక్టర్ రీల్లు తిప్పే నా బంధుమిత్రుడూ నన్నొదిలేసి జీవనోపాధికి మరో మార్గం ఎంచుకున్నాడు.

అంతెందుకు మా అందర్నీ పోషించే థియేటర్ యజమాని.. ఎలా బతికాడు. సినిమా వచ్చిందంటే ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పోలీసులు, పెద్ద పెద్దోళ్లంతా ఫోన్లు చేయాల్సిందే. టికెట్లు అడగాల్సిందే. కాలు మీద కాలేసుకుని ఎంత దర్జాగా బతికాడు.. ఎంత పెద్దోడొచ్చి టికెట్లు అడిగినా.. లేవ్.. హౌస్ ఫుల్ అనే గంభీరమైన మాట నా యజమాని నోట నుంచి వచ్చి ఎన్నేళ్లైంది. పెద్దమ్మాయి పెళ్లెప్పుడు చేస్తారండీ అని మా ఓనర్‌ని ఎవరైనా అడిగినప్పుడు.. వచ్చే సంక్రాంతి సినిమా పండుగ అయ్యాక అనేవారు. అంటే ఆ సంక్రాంతికి పెద్దమ్మాయి పెళ్లి చేసేటంత డబ్బొచ్చేది. అన్ని టిక్కెట్లు అమ్ముడయ్యేవి. కానీ.. ఇప్పుడు ఫస్ట్ డే.. ఫస్ట్ షోకి కూడా ప్రేక్షకుడు వచ్చే పరిస్థితి లేదు. నీదో వారం నాదో వారం అని పంచుకునే దౌర్భాగ్యం. టికెట్లు లేవ-య్యా అని అరిచిన అతని అరుపులు కాస్తా.. 'ఎవరైనా వస్తే బాగుండయ్యా' అని వణుకుతున్న గొంతు లో మాట్లాడుతుంటే గుండె తరుక్కుపోతుంది. ఎందుకు బతికున్నానా? అనిపిస్తుంది. అందుకే నేను ఇక బతకలేనూ.. కళామ్మతల్లీ నాకు పూర్వ వైభవం కావాలి.. సినిమా పండుగ తేవాలి. కరుణించమ్మా. ప్రేక్షక దేవుడ్ని నా వైపు నడపించమ్మా. లేదంటే నాకు చావే శరణ్యం.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.